హోటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీరేశం



నవతెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని బైపాస్ రోడ్డు నందు రాచకొండ నాగేశ్, శేఖర్ నూతనంగా ఏర్పాటు చేసిన నాగేష్ హెూటల్ ను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్, నాయకులు, నగేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సెయింట్ జాన్స్, శిష్య పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని సెయింట్ జోన్స్, శిష్య పాఠశాలలో గురువారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 60 మందికిపైగా విద్యార్థులు వివిధ వేషధారణలతో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ అలుగుబెల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. బాల్యం దశ అమూల్యమైన వరమని చెప్పారు. ప్రతి సంవత్సరం పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించి జాతీయ నాయకుల ప్రాముఖ్యతను వివరించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అలుగుబెల్లి శిరీష ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్ని రకాల వడ్లకూ బోనస్ ఇవ్వాలి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ- చిట్యాల

రైతులు పండించిన సన్న రకం వడ్లకే కాకుండా అన్ని రకాల వడ్లకు బోనస్ రూ.500 ఇవ్వాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంను గురువారం సీపీఐ(ఎం), రైతు సంఘాల ప్రతినిధులతో కలిసి సందర్శించి, రైతులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసి ఆదుకోవాలని కోరారు.సన్న వడ్లు పండించే రైతులకు గిట్టుబాటు ధర లేక ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, మండల అధ్యక్షులు లడే రాములు,బెలిజ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలపై కలెక్టర్ ను కలిసిన చెరుపల్లి

రైతులకు సకాలంలో వర్షాలు రాక, రైతు బంధు ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్ల రైతాంగం అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు గురువారం మండల పర్యటనకు వచ్చిన కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసి వివరించారు. ఈ సందర్భంగా ఎలాంటి సాగు నీటి వసతి లేని చిట్యాల మండల రైతులకు కరువు కాటకాలు శాపంగా మారాయన్నారు. ఖరీఫ్ లో ఐదు ఎకరాల విస్తీర్ణంలో వరి ధాన్యం పండించే రైతులు, నీటి సౌకర్యం లేకపోవడంతో, కేవలం ఒక



ఎకరం భూమిలోనే వరి పంట వేయడంతో ధాన్యం తక్కువగా వచ్చిందని చెప్పారు.రైతు పెట్టుబడికి ఇవ్వవలసిన రైతు బంధు డబ్బులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్ల అప్పుల పాలు అవుతున్నారని, ఈ విషయాన్ని కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి రైతుల సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం మండల అధ్యక్షు, కార్యదర్శి లు లడే రాములు, ఐతరాజు నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ అభివృద్ధికి కృషి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్గొండ కేంద్ర గ్రంథాలయ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ గా తనవంతు సహకారం అందిస్తానని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయంలో ఈనెల 14 నుండి 20 వరకు జరగనున్న జిల్లా గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి ప్రారంభించారు.అనంతరం పోటి పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ముఖ్యంగా ఈనెల 17 18 తేదీలలో జరగనున్న గ్రూప్-3 పరీక్షలకు హాజరుకానున్న అభ్యర్థులు జాగ్రత్తగా పరీక్షలు రాసి ఉద్యోగాలు పొందాలని అన్నారు. నిర్దేశించిన సమయం కంటే ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, గ్రూప్-3 పరీక్షలను దృష్టిలో ఉంచుకొని అభ్యర్థుల కోసం బస్సుల సంఖ్యను పెంచుతున్నట్లు ఆమె తెలిపారు. అభ్యర్థులు ఓ ఎం ఆర్ షీట్లు జాగ్రత్తగా నింపాలని, ముందే మాదిరి పరీక్ష రాయాలని, అలాగే ఓఎంఆర్ సీట్ లో వృత్తాలను 75 శాతానికి పైగా నలుపుగా చేయాలని, అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలని, ఒకటికి రెండుసార్లు ఆలోచించి జవాబులు పెట్టాలని సూచించారు. అనంతరం మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ వినోద్ రెడ్డి ,గ్రంథాలయ సెక్రెటరీ బాలమ్మలు కేంద్ర గ్రంథాలయ అభివృద్ధికి సహకారం అందించాలని కోరగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసే విషయంలో తన వంతు సహాయం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్చార్జ్ జే .శ్రీనివాస్, లైబ్రేరియన్ నాగయ్య ,తదితరులు ఉన్నారు.

గ్రూప్ -3 పరీక్షల కు చీఫ్ సూపరింటెండెంట్లు కీలకం

ఈనెల 17, 18 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్ -3 పరీక్షలను విజయవంతంగా నిర్వహించేలా చీఫ్ సూపరింటెండెంట్లు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.గ్రూప్-3 పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్ ల పాత్ర కీలకమని ఆమె తెలిపారు.గ్రూప్ -3 పరీక్షల పై గురువారం ఉదయాదిత్య భవన్లో చీఫ్ సూపరింటెండెంట్ లకు ఏర్పాటుచేసిన శిక్షణ శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు.శిక్షణ కార్యక్రమంలో చెప్పిన అన్ని విషయాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, పరీక్ష ముందు రోజు, పరీక్ష నిర్వహిస్తున్న రెండు రోజులు చేయాల్సిన పనులపై చెక్ లిస్టు రూపొందించుకొని, షెడ్యూల్ ప్రకారం ఎప్పుడు ఏం చేయాలో వాటిని తూ.చా తప్పకుండా, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షలు నిర్వహించాలన్నారు. పరీక్షకు సంబంధించి అన్ని విషయాల పట్ల పూర్తి జాగ్రత్తగా ఉండాలని, పరీక్ష కేంద్రం వద్ద తప్పనిసరిగా తనిఖీ ఏర్పాట్లు చేయాలని, తనిఖీ లేకుండా అభ్యర్థులను పరీక్ష కేంద్రం లోపలికి పంపించవద్దని అన్నారు. ఈ. శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే, శ్రీనివాస్, డిఆర్ఓ అమరేందర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి దశ్రు నాయక్ ,గ్రూప్ -3 పరీక్షల రీజినల్ కో-ఆర్డినేటర్లు డాక్టర్ ఉపేంద్ర, నాగరాజు, సహాయ రీజనల్ కో-ఆర్డినేటర్లు వాసుదేవ్, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు .

బాలల సంరక్షణ అందరి బాధ్యత

బాలల సంరక్షణ అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని బాలసదనాన్ని సందర్శించి అక్కడున్న పిల్లలతో బాలల దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు.ముందుగా బాల



సదనం లోని శిశు గృహ ను సందర్శించి అక్కడ ఉన్న పిల్లలు, వారి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను బాలసదనం మేనేజర్ దుర్గా భవాని ,జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణిని అడిగి తెలుసుకున్నారు. నవజాత శిశువు మొదలుకొని చిన్నపిల్లలకు ఎలాంటి జబ్బులు సోకకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, తల్లి లేని పిల్లలకు పాలు పట్టించేందుకుగాను ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పిల్లల పర్సనల్ రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం బాలసదనం లో ఉన్న పడావ్ పాఠశాల విద్యార్థుల బాలల దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు చాక్లెట్లు, కేక్, బహుమతులను పంచిపెట్టారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా బాల సదనం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు .ఈ కార్యక్రమంలో సి డబ్ల్యు సి అధ్యక్షులు చింతా కృష్ణ, జిల్లా బాలల సంరక్షణ అధికారి కే. గణేష్పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో..

సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున



నవతెలంగాణ - నాంపల్లి

ప్రజల కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యకర్తలు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల 8వ మహాసభ కొమ్ము లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాంపల్లి రమణ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్రోద్యమం నుండి నేటి వరకు జరిగిన అనేక పోరాటాల్లో అమరులైన వీరుల స్ఫూర్తితో ప్రభవిష్యత్తులో మరిన్ని సమరశీల ఉద్యమాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో 3వసారి అధికారంలోకి వచ్చిన మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం జమిలీ ఎన్నికలు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుందని ఇది ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకమని అన్నారు. మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలు అనుసరిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే ,బిఎస్ఎన్ఎల్, విమానయానం, ఎల్ఐసి, గనులు, పోర్టు, భూములు, అడవులు సహజ వనరుల మొత్తాన్ని స్వదేశీ విదేశీ పెట్టుబడుదారులకు దారా దత్తం చేస్తుందని విమర్శించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చిందని ఇంతవరకు మహాలక్ష్మి తప్ప ఏ ఒక్క పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలనికోరారు.లేకపోతే భవిష్యత్తులో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. డిసెంబర్ 2,3,4 తేదీలలో మిర్యాలగూడలో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని,2న జరిగే బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, గట్టుప్పల్ మండల నాయకులు బొట్ట శివకుమార్, మండల కమిటీ సభ్యులు నీలకంఠం రాములు, వాసిపాక ముత్తిలింగం, గాదెపాక మధు, రాములమ్మ, సైదమ్మ, లలిత, వెంకటమ్మ వెంకటాచారి, రవి పాల్గొన్నారు



సర్వే ను పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక రాజకీయ విద్య ఉపాధి కుల సర్వేలో భాగంగా గురువారం మిర్యాలగూడ పట్టణంలో రాష్ట్ర పరిశీలకులు పర్యవేక్షణ జరిపారు. పట్టణంలోని సీతారాంపురం, ముత్తిరెడ్డికుంటలలో సర్వేను డిప్యూటీ సిఎం కార్యాలయ అధికారి జె. రవిచంద్ర, నల్లగొండ జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వి. కోటేశ్వరరావులు పరిశీలించారు. తప్పులు దొర్లకుండా చేయాలని కోరారు. పట్టణంలోని ప్రజలు సర్వేకు సహకరించి విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, టీపిఎస్ అంజయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఎన్యుమెరేటర్లు పాల్గొన్నారు.

సర్వేను పరిశీలించిన తహసీల్దార్

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని తిరగండ్లపల్లి గ్రామంలో జరుగుతున్న సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను గురువారం తహసీల్దార్ బక్క శ్రీనివాసులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేను ఏ తప్పులు లేకుండా పకడ్బందీగా నిర్వహించి,వేగవంతం చేయాలన్నారు..ఆయన వెంట ఎంపీ ఓ రవికుమార్ ఉన్నారు.

ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు

- ఎస్పీ శరత్ చంద్ర పవార్



నవ తెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి.

.రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మాయమాటలు చెప్పే దళారులకు అమ్మి మోసపోవద్దని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలోనిఅర్జాల బావి ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రం (ఐకేపీ సెంటర్) ను సందర్శించి పరిశీలించారు. కొనుగోలు కేంద్రం వద్ద వడ్లలోని తేమ శాతం , కొనుగోలు ప్రక్రియను అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు వెంటనే సమాచారం అందించాలని కోరారు.

కరాటేతోనే మహిళలకు భద్రత

- జీసీడీఓ పెండ్యాల సరిత

నవతెలంగాణ - నిడమనూరు



ఆత్మ రక్షణకు కరాటే తోనే మహిళలకు భద్రత అని జీసీడీఓ పెండ్యాలా సరిత అన్నారు. గురువారం మండల పరిధి లోని కస్తూర్బా గాంధీ పాఠశాల లో రాణి లక్ష్మి భాయ్ ఆత్మరక్ష ప్రశిక్షణ్ కార్యక్రమం లో భాగంగా పాఠశాల లో జ్యోతి ప్రజ్వలన చేసి కరాటే శిక్షణ ను ప్రారంభించారు. నేటి సమాజం లో పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నప్పటికి లైంగిక వేధింపులు మాత్రం తగ్గడం లేదన్నారు. మహిళలు కరాటే శిక్షణ పొంది దాడి నుండి స్వీయ రక్షణ పొందాలని సూచించారు.. అనంతరం కరాటే మాస్టర్ పోతుగంటి శ్రీనివాస్ నుఅభినందించారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి లావూరి వెంకన్న, పాఠశాల ప్రత్యేక అధికారి పద్మరాణి, ఉపాధ్యాయులు అశ్విని, షాహిన్ సుల్తాన్, అనిత,చంద్రకళ, పిఈటి నాగలక్ష్మి వెంకట్, రమేష్,నరహరి పాల్గొన్నారు.

టైం స్కూల్లో ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ -హాలియా



హాలియా మున్సిపాలిటీలోని టైం స్కూల్ లో స్వపరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగ విద్యార్థి విద్యార్థులు ఉపాధ్యాయని ఉపాధ్యయులుగా ఉన్నత అధికారులు గా రాజకీయ అధికారులు గా పాల్గొని తమ విధులని నిర్వహించి కార్యక్రమం ను విజయవంతం చేసారు. విద్యార్థిని విద్యార్థులు ను వివిధ హెూదాలలో పని చేసిన వారిని పాఠశాల ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి డైరెక్టర్ మంద నరేందర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయని ,ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యాదినుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్ : బాలల దినోత్సవం (చాచా నెహ్రూ పుట్టినరోజు) సందర్భంగా జప్తి వీరప్పగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్దిరెడ్డి శిరీష మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులుగా సాత్విక్, విద్యాశాఖ మంత్రిగా సంతోష్, కలెక్టర్‌గా శ్రీరాం, డీఈఓగా సంతోష్, ఎంఈఓగా పృథ్వీ, ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, వై దామోదర్ రెడ్డి, పి జగదీశ్వర్ రెడ్డి, వి మాధవి, టి శ్రీనివాసరెడ్డి, డి జలరాం, చంద్రకళ, సీతారాములు, రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం



నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని అభ్యాస్ ప్రైమరీ స్కూల్లో గురువారం ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ డైరెక్టర్ వంగాల పుష్పలత నిరంజన్ రెడ్డి విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు. చక్కటి నైపుణ్యాన్ని ప్రదర్శించిన చిన్నారులకు స్కూలు యాజమాన్యం బహుమతులతో అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇంచార్జ్ అనిత, ప్రిన్సిపాల్ శ్వేత ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బకాల్వాడి పాఠశాలలో వినూత్నంగా బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి మాట్లాడారు. లీగల్ ట్రస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన బాలల దినోత్సవం లో విద్యార్థులకు అనేక వ్యాసరచన బంధుత్వా నృత్యం చిత్రకళ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాధవి రాజు, నల్ల మేకల వెంకయ్య, ఉదయ, పిడి సైదులు, న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జియావుద్దీన్, అజ్మత్ ఖాన్, శేఖర్ రెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్ : మాజీ ప్రధాని జవహర్‌లాల్ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని గురువారం దామరచర్ల మండలంలోని కల్లెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో బాలాజీనాయక్, అమ్మ అదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ధీరావత్ బుజ్జిలింగానాయక్‌లు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధీరావత్ వాగ్య విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు అర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శారదపాచునాయక్, ధీరావత్ వాగ్యనాయక్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు గొబ్బూరి శ్రీనివాస్‌రావు, గురువారెడ్డి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండలంలోని గీతాంజలి హైస్కూల్,జెఎంజె హైస్కూల్ లో గురువారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు డాన్స్ లు, జాతీయ నాయకుల, మేధావుల వేశాధరణతో ఎంతో ఆకట్టుకున్నారు. గీతాంజలి హైస్కూల్ లో ఎంపీడీఓ గార్లపాటి జ్యోతి లక్ష్మి, ఎంఈఓ మందుల సైదులు, కరస్పా%శీ%డెంట్ దొంతూరి పరమేష్ గౌడ్ లు ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



సన్ షైన్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం , ఫుడ్ కార్నివాల్

చండూరు :భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా గురువారం చండూర్ సన్ షైన్



పాఠశాలలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తూ విద్యార్థుల చేత చేయించిన వంటల గురించి వివరిస్తూ వాటిని ఏ విధంగా ఎంత మోతాదులో స్వీకరించాలో తెలియజేస్తూ ఫుడ్ కార్నివాల్‌ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ షోలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు వివిధ వేషధారణలతో అలరించారు. అనంతరం చిన్నారులు నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కోడి వెంకన్న ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కోడి సుష్మ , రవికాంత్, లతీఫ్ పాషా, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ఎంపీ యుపిఎస్ కొండాపురంలో బాలల దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ స్కూల్ ప్రధానోపాధ్యాయులు భూతం ముత్యాలు ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాలులర్పించారు. పిల్లలచే పాటలు డాన్స్ నృత్య ప్రదర్శన, స్పీచ్ తదితర ఆక్టివిటీస్ చేయిస్తూ, పిల్లలకు ఆట పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు..

గాంధీజీ లో ఘనంగా బాలల దినోత్సవం

స్థానిక గాంధీజీ విద్యాసంస్థల లో నవంబర్ 14, జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా గురువారం జరిగిన బాలల దినోత్సవ వేడుకలలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు.నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, విజయ కుమారి, తరుణ్ మాస్టర్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని శివన్నగూడ,మర్రిగూడ గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో గురువారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేసి,ఆట పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు యశోద,శ్రీలత,అంగన్వాడీ టీచర్లు,ఆయాలు,చిన్నపిల్లల తల్లులు పాల్గొన్నారు.

త్రిపురారం:భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని గురువారం మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు పలు రకాల ఆకర్షణీయ మైన జాతీయ నాయకుల వేషధారణలు వేసి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన,క్విజ్, క్రీడా పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతుల ప్రదానం చేశారు. మండలంలోని రూప్లా తండా ప్రాథమిక పాఠశాలలో ధర్మ రక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనుముల నవీన్ కుమార్ ఆదేశాల మేరకు విద్యార్థులకు నోట్ పుస్తకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గోవింద నాయక్, లచ్చు నాయక్, ప్రధానోపాధ్యాయులు రమణ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఉన్నారు. మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు చాచా నెహ్రు వేషధారణతో పాటు, స్వాతంత్ర్య సమరయోధులు జాతీయ నాయకుల వేషధారణలతో అలరించారు. స్థానిక ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులు ఘనంగా బాలల దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : నేటి బాలలే రేపటి పౌరులని కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వరరావు నాయక్ అన్నారు. గురువారం జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలల్లో విద్యార్థులతో ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఘనంగా బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే మంచి క్రమశిక్షణతో చదువుతూ తమ బంగారు భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకొని భావిభారత పౌరులుగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ పాఠశాలలో ...

నాంపల్లి : మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం



పాఠశాలలో గురువారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఎఈ సందర్భంగా చిన్నారుల దేశ నాయకుల వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, తరుణ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

వాటర్ బాటిల్స్ పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి



పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ తిరుమలగిరి మాజీ అధ్యక్షులు జలగం రామచంద్రయ్య గౌడ్ కుమార్తె పంజాల మౌనిక పుట్టినరోజు సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వస్త్రాలంకరణ, చదువులో ఉత్తమ ప్రతిభ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీ సల్ల వెంకటేశ్వర్లు రామచంద్రయ్య గౌడుకు, లయన్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు యస్. సోమేశ్, కార్యదర్శి డి. గణేష్, ట్రెజరర్ డి.రమేష్, మాజీ అధ్యక్షులు యమ్. పద్మారెడ్డి మరియు సభ్యులు ఐత శ్రీనివాస్,బి. సుందర్,గిరి గౌడ్,ఉపాధ్యాయులు గంగమ్మ అంగన్వాడీ టీచర్ శోభారాణి, పర్వీన్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శుక్రవారం | నవంబర్ 15, 2024 | www.navatelangana.com

కలెక్టర్‌పై దాడిని ఖండిస్తూ నల్లబ్యాడ్జీలతో నిరసన

నవతెలంగాణ-మునగాల



వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై జరిగిన దాడిని ఎంపీడీఓ రమేష్ దీన్ దయాళ్ తీవ్రంగా ఖండించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం ముందు కార్యాలయ అధికారులు సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ఐఏఎస్ అధికారి పై దాడి చేయడం బాధాకరమన్నారు. భవి ష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎంపీడీఓ దారా శ్రీనివాస్, రమేష్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని రకాల వడ్లను కొనుగోలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-మునగాల

రైస్ మిల్లులు, ఐకేపీ కేంద్రాల ద్వారా అన్ని రకాల వడ్లను కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం గణపవరంలో పార్టీ మండల కమిటీ సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై దాదాపు నెల రోజులు కావస్తున్నా ఇంత వరకు ధాన్యం కొనుగోలు వేగవంతం చేయక పోవటం ఏమిటని ప్రశ్నించారు. దీంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వం ఇంత వరకు



మిల్లులకు కేటాయింపులు చేయక పోవటం విడ్డూరంగా వుందన్నారు. ఐకెపి కేంద్రాల్లో బస్తాల కొరత లేకుండా చూడాలని,అకాల వర్షాల నుండి రైతులు పండించిన పంటలు తడిసి పోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏ లాంటి షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించినట్లుగా వరికి ధర రూ.500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నెమ్మది వెంకటేశ్వర్లు, పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు వీరబోయిన వెంకన్న, బచ్చలకూర స్వరాజ్యం, జూలకంటి విజయలక్ష్మి, ఎస్కే సైదా, దేశి రెడ్డి స్టాలిన్ రెడ్డి, ఆరె రామకృష్ణా రెడ్డి, సుంకర పిచ్చయ్య, బి ఉపేందర్, బోళ్ళ కృష్ణారెడ్డి, వెంకటాద్రి, సతీష్ పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి సహాయం

- ఎమ్మెల్యే పద్మావతి
- 5 లక్షలతో డిజటలైజేషన్....కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి తనవంతు సహాయం అందిస్తానని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు.57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభోత్సవం , జవహర్ లాల్ జన్మదినం సందర్భంగా గురువారం స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయములో గ్రంథాలయ పితామహులు వట్టికోట ఆళ్వార్స్వామి విగ్రహానికి పూలమాల వేసి సరస్వతి చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆమె మాట్లాడారు. పాఠకులకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించటానికి కృషిచేస్తానని పేర్కొన్నారు. తాను అర్కిటెక్ట్ అయినందున నూతన భవన నిర్మాణ సమయంలో పాఠకులకు అనుకూలంగా ఉండేవిధంగా ప్లాన్ తయారుచేయుటకు సహాయపడతానని పేర్కొన్నారు. గ్రంథాలయాలను డిజటలైజేషన్ చేయుటకు సహకరిస్తానని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ మాట్లాడుతూ 5 లక్షలతో గ్రంథాలయాన్నీ డిజటలైజేషన్ చేసేందుకు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. అదేవిధంగా పాఠకులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రంథాలయ పన్ను వసూలుకు డి.వి. వో.ను మౌఖికముగా ఆదేశిస్తూ మున్సిపాలిటిల నుండి కూడా గ్రంథాలయ పన్ను వసూలుకు ఆదేశాలిస్తానని హామి ఇచ్చారు. అలాగే గ్రంథాలయ పాఠకులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని పాఠకులకు సలహాలిచ్చారు. నూతన గ్రంథాలయ భవన నిర్మాణమునకు ఆర్.డి.వో. తో చర్చించి స్థలము ఇప్పించుటకు ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు వంగవేటి రామారావు మాట్లాడుతూ జిల్లా మంత్రులు, యం.ఎల్.ఎ.లు, పురప్రముఖులు, జిల్లా కలెక్టర్ ల సహాయంతో గ్రంథాలయాల అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి వారి తల్లితండ్రుల పేరు మీద గ్రంథాలయ అభివృద్ధికి 1,00,000/-లు ఇస్తానని హామీ ఇచ్చారు.పట్టణ అధ్యక్షుడు అంజాద్ అలి గ్రంథాలయ అభివృద్ధి కోసం 10000/-ల చెక్కును స్టేజీమీద అతిధులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, జిల్లా పంచాయతీ అధికారి కె నారాయణ రెడ్డి,మున్సిపల్ ఫ్లోర్



లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యస్. సుదర్శన్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, శైలెందర్ రెడ్డి, ఆలేటి మాణిక్యం, కీసర సంతోషరావు, నాగార్జున రెడ్డి, ఇరిగి కోటేశ్వరి, యం.యస్.శ్రవణ్కుమార్, ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం కార్యదర్శి, గ్రంథాలయ ఉద్యోగులు యం.వి.రంగారావు, వి.శ్యాంసుందర్ రెడ్డి, డి. లలితాదేవి, కె. విజయభాస్కర్, పి. సృజన, కె. శ్రీధర్రెడ్డి, సర్వయ్య శ్రీనివాస్, నిర్మల, లక్ష్మీ శివాని రిటైర్డ్ గ్రంథపాలకులు వెంకటి ,గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ ఎస్‌వీ హైస్కూల్లో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠాలు బోధించి అలరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ ముత్తినేని సైదేశ్వర రావు, డైరెక్టర్ సంధ్యారాణి, ప్రిన్సిపాల్ వల్లి పద్మ తదితరులు పాల్గొన్నారు.

కిట్స్ విద్యార్థినులు క్షేత్రస్థాయి పరిశీలన

నవతెలంగాణ-కోదాడటౌన్

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు సివిల్ ఇంజనీరింగ్ చివరి వసంవత్సరం చదువుతున్న విద్యార్థినులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పుగోదావరి జిల్లా మోతుగూడెం వద్ద ఉన్న దిగువ సీలేరు హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ ప్లాంట్స్‌ను సందర్శించినట్లు కళాశాల చైర్మెన్ నీలా సత్యనారాయణ తెలియజేశారు. ఈ క్షేత్రస్థాయిల పర్యటనలో విద్యార్థులు దిగువ సీలేరు హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ మర్దన శక్తి సామర్థ్యం 1050 మెగా వాట్స్ విద్యుత్ యూనిట్లను పరిశీలించినట్లు తెలిపారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలు విద్యార్థినులలో విజ్ఞానాన్ని పెంపొందించుటకు దోహద పడతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సైదిరెడ్డి, నవీన్, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎండీఆర్ పాఠశాలలో బాలల దినోత్సవం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



నవంబర్ 14 బాలల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఎండీఆర్ పాఠశాలలో బాలల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే ఎంపీ అధికారులు కలెక్టర్ ఎస్పీ వేషధారణలో, పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ వ్యాయామ ఉపాధ్యాయులు అటెండర్ తదితరుల వేషధారణలో తమ విధులను నిర్వహించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ మే రెడ్డి దామోదర్ రెడ్డి ప్రిన్సిపల్ నలబోలు భూపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-తిరుమలగిరి

భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా నవంబర్ 14 బాలల దినోత్సవం పురస్కరించుకొని మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాల (అనంతారం) లో గురువారం విద్యార్థులు ఘనంగా స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ప్రిన్సిపాల్‌గా శ్రీ చరణ్, కలెక్టర్ గా ప్రదీక్ష, జాయింట్ కలెక్టర్ గా అశ్విత,అడిషనల్ డైరెక్టర్ గా సుమన శ్రీ, ఆర్ జెడి గా నందిని, డీఈఓ గా పూజిత, డిప్యూటీ డీఈఓగా రేష్మ, ఎం ఈఓగా నందిని, మరో 50 మంది ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, ఉపన్యాసాలు , పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఉపాధ్యాయులు ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలల దినోత్సవం వేడుకలు

నవతెలంగాణ-నూతనకల్

భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలు ధరించి అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అంగన్వాడీ సిబ్బంది విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ-నూతనకల్

ధాన్యం కొనుగోలు సమయంలో రాష్ట్ర ప్రభుత్వం విధించిన నియమ నిబంధనలను పాటించాలని తహసీల్దార్ శ్రీనివాసరావు కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు సూచించారు .గురువారం మండల పరిధిలోని ఎడవెల్లి , టీక్య తండా ,సోమ్లా తండాలలో ఐకేపీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ధారించిన తేమ 17 శాతం తో పాటు వడ్ల లో తాలు లేకుండా తూర్పార పట్టిన తర్వాతనే కొనుగోలు చేయాలని అన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి మురళి ఐకెపి నిర్వాహకులు రైతులు తదితరులు ఉన్నారు.

పశుఔషధ బ్యాంక్ ఏర్పాటు ప్రశంసనీయం



- జిల్లా పశువైద్య, పశు సంరక్షణధికారి దాచేపల్లి శ్రీనివాసరావు

నవతెలంగాణ-కోదాడటౌన్

పశు ఔషధ బ్యాంక్ ఆలోచన దాని అమలు ఎంతో ప్రశంసనీయమని జిల్లా పశువైద్య పశు సంరక్షణ అధికారి దాచేపల్లి శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని ప్రాంతీయ పశు వైద్యశాలలో పశుఔషధ బ్యాంక్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. దాతల సహకారంతో పశుపోషకులకు మందుల పంపిణీ ఎంతో ప్రశంసనీయం అన్నారు. అత్యంత ఖరీదైన మందులను పశుపోషకులకు చేయూతగా అందించడానికి కోదాడ ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య వినూత్నంగాదాతల సహకారంతో ఏర్పాటుచేసిన పశు ఔషధ బ్యాంక్ ఆలోచన దాని అమలు ఎంతో ప్రశంసనీయమని జిల్లా అధికారి అభినందించారు. ఈ పశు ఔషధ బ్యాంక్ నిర్వహణకు తొలి విరాళంగా డా వై వెంకటరమణారెడ్డి (యూఎస్ఏలో పశువైద్యులు) రూ.50 వేలను అందించారు. శ్రీ పైవి నర్సింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం, హైదరాబాద్ వారు ప్రత్యేకంగా తయారు చేసిన ఖనిజ లవణ మిశ్రమాన్ని నిరంతరం పంపిణీకి పశు ఔషధ బ్యాంక్లో ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. అలాగే కాపుగల్లు గ్రామస్తులు ముత్తవరపు పూర్ణచందర్ రావు సుమారు రూ.50 వేల విలువగల 500 లీటర్ల కాల్షియం పశుపోషకులకోసం ఉచితంగా అందజేశారు. ఖనిజ లవణ మిశ్రమాన్ని పశువుకి రోజుకీ 50 గ్రాములు ఎల్లప్పుడూ ఇవ్వాలని, పాలిచ్చే పశువులకి రోజుకి 100 గ్రాముల చొప్పున నెలలో పదిరోజులు ఇవ్వాలని తద్వారా అధిక దిగుబడి సాధ్యం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు, కోదాడ మండల పశువైద్యాధికారులు డా కె వీరారెడ్డి, డా మధు పాల్గొన్నారు.

ధాన్యాన్ని ఎంఎస్పీకి తగ్గకుండా కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

వరి ధాన్యాన్ని ఎంఎస్పీ తగ్గకుండా అన్ని రకాల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతు సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌డీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు కొప్పోజు సూర్యనారాయణ, పల్లె వెంకట్ రెడ్డి, ఎల్లావుల రాములు మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పంటలు పండించిన రైతులకు ధాన్యాన్ని మార్కెట్‌కి తీసుకొచ్చేప్పటికీ మద్దతు ధర రాకపోవడంతో రైతులు నిరాశ చెందుతున్నారన్నారు. స్థానిక మిల్లర్లు అనేక రకాల కొర్రీలు పెట్టి మద్దతు ధర ఇవ్వటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తంకుమార్ రెడ్డి, మిల్లర్లకు, ట్రేడర్స్‌కు పత్రికల ద్వారా పదేపదే మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని ఆదేశిస్తున్నప్పటికీ స్థానిక మిల్లర్లు మాత్రం కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తూ మద్దతు ధరలు ఇవ్వటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు దుగ్గి బ్రహ్మం, పొనుపాటి వాసుదేవరావు, వట్టెపు సైదులు, జక్కుల రమేష్, శీలం శ్రీనివాస్, మామిడి నరసయ్య, జక్కుల రమణ, రేపాకుల మురళి, పాశం వీరబాబు, యోనా, పాశం వెంకట నారాయణ, పంగా వెంకట్, ఎలక సోమయ్య పాల్గొన్నారు.

దళారుల దోపిడీని నియంత్రించాలి

నవతెలంగాణ-మునగాల

ధాన్యం వ్యాపారంలో దళారుల దోపిడిని అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రైతు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను దళారులు కాజేస్తున్నారని ఆరోపించారు. ధాన్యం కోనుగోలు కేంద్రాల్లో అనేక రకాల కొర్రీలు పెట్టడంతో రైతులు ప్రయివేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారని చెప్పారు. సీజన్ ప్రారంభంలో క్వింటాల్ పచ్చి ధాన్యం 24నుంచి 25వందలు పలికిందని గుర్తుచేశారు. తీరా ముమ్మరంగా వరి



కోతలు చేతి కొస్తున్న న వుయంలోనే ధరలు తగ్గించటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రస్తుతం క్వింటాల్ ధర 2వేల నుంచి 21వందకే కోనుగోళ్ళు జరుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో దళారీ వ్యాపారుల కనుసన్నల్లోనే ధాన్యం వ్యాపారా లు కొనసాగుతున్నాయని ఆరో పించారు. వారు చెప్పిందే రేటు. రైతుకు కనీస గిట్టుబాటు ధరలు అందించే విధంగా ప్రభుత్వం కట్టుదిట్ట మైన చర్యలు చేపట్టాలని సూచించారు.

మాజీమంత్రి ఫొటో మార్ఫింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఫొటో మార్ఫింగ్ చేసి ఎక్స్ లో పోస్ట్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ను కలిసి మార్ఫింగ్ చేసిన ఫొటోతో పాటు అందుకు సంబంధించిన పెన్ డ్రైవ్‌ను అందజేసీ ఫిర్యాదు చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ జగదీశ్ రెడ్డి ఫొటో ను మార్ఫింగ్ చేయడం సరికాదని అటువంటి చర్యలకు పాల్పడ్డ వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం, మాజీ జడ్పీటీసీ జీడీ బిక్షం, సూర్యాపేట పట్టణ, ఆత్మకూరు(ఎస్) మండల పార్టీ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, నర్సింహ రావు, నాయకులు ఉప్పల ఆనంద్, అనిల్ రెడ్డి, శ్రవణ్ పాల్గొన్నారు.

లక్ష్య సాధనలో దూసుకెళ్తున్న గురుకుల బాలికలు

- ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలల ఏర్పాటుతో ప్రయోజనం
- కోదాడ, తుంగతుర్తి ఎమ్మెల్యేలు నలమాద పద్మావతి రెడ్డి, మందుల సామేలు

నవతెలంగాణ-కోదాడరూరల్

గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు పాఠశాలలను సద్వినియోగం చేసుకొని లక్ష్యసాధనలో దూసుకెళ్తున్నారని కోదాడ, తుంగతుర్తి ఎమ్మెల్యేలు నలమాద పద్మావతి రెడ్డి, మందుల సామేలు అన్నారు. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పదవ జోనల్ స్పోర్ట్స్ మీట్ ముగింపు సమావేశంలో గురువారం వారు పాల్గొని ప్రసంగించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నడిగూడెం గురుకుల పాఠశాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. గురుకుల విద్య అభివృద్ధికి ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టి విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతున్నట్లు పేర్కొన్నారు. డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపుకు కృషి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పేద విద్యార్థుల అభ్యున్నతికి ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలలను ప్రారంభిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. గురుకుల విద్యను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. నడిగూడెంలో రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేసేందుకు సొసైటీ అధికారులతో మాట్లాడుతామని అన్నారు. గురుకుల పాఠశాలలు కార్పొరేటు విద్యాసంస్థలకు దీటుగా తయారు



అయ్యాయని అన్నారు. గురుకులాలను బలోపేతం చేసేందుకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఓకే కాంప్లెక్స్ బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ విద్యార్థులు చదువుకోవచ్చు అన్నారు. ఈ సందర్భంగా ఇరువురు ఎమ్మెల్యేలను జోనల్ ఆఫీసర్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పట్టు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఆఫీసర్ విద్యా రాణి, డిసిఒ విద్యాసాగర్, ప్రిన్సిపాల్ సిహెచ్. వాణి, ప్రిన్సిపాల్ ఝాన్సీ, పద్మ, అరుణకుమారి, వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోత్కూరి వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి బాణాల కవిత నాగరాజు, మాజీ సర్పంచి గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు యాదవ్ , పేరెంట్స్ కమిటీ జిల్లా అధ్యక్షుడు నరసయ్య, పాఠశాల అధ్యక్షుడు బాణాల నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజనం బిల్లులను పెంచాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ

నవతెలంగాణ-సూర్యాపేట

నిత్యావసర ధరలకనుగుణంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం మెస్ బిల్లులను పెంచాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ డిమాండ్ చేశారు. ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని పలు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ,ఎంఈఓ లకు వినతి పత్రాలు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు అవుతుందని కానీ విద్యార్థి భోజనానికి రూ.9.95 మాత్రమే ఇస్తున్నారని దీని ద్వారా విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందడం లేదన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో మెస్ చార్జీలను పెంచిన ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల మెస్ బిల్లులను కూడా పెంచాలన్నారు. మెస్ బిల్లులు పెండింగ్ లో ఉండటంతో విద్యార్థులకు అన్నం వండి పెట్టే సమబావన సంఘాల ఏజెన్సీలు మేము వండలేమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారం అంది ఆరోగ్యంగా ఉండాలంటే తక్షణమే మెస్ బిల్లులను పెంచాలన్నారు. అదేవిధంగా



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వినతిపత్రం అందజేసి విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినపల్లి వినయ్,తరుణ్, గోపి, సంతోష్, సందీప్, రహీం, కళ్యాణ్, గౌతమ్, సౌజన్య, ధరణి, దామిని, పావని, గౌతమీ తథితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-అర్వపల్లి

తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామేలు అన్నారు. గేనేవానం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో తిమ్మాపురం నుండి సంగెం వరకు రూ.20 కోట్ల సీఆర్ఆర్ నిధులతో మంజూరైన బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పదకొండు నెలల కాలంలోనే పరిష్కరించానని చెప్పారు.. త్వరలోతిమ్మాపురం గ్రామం వరకు రోడ్డు మధ్యలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో



నాయకులు సామ అభిషేక్ రెడ్డి, బీరవోలు సోమిరెడ్డి, ఇందుర్తి వెంకటరెడ్డి, కుంట్ల సురేందర్‌రెడ్డి, గుడిపెల్లి మధుకర్ రెడ్డి, కొరపిడత అవిలయ్య, రత్నం మల్లేష్, రత్నం లక్ష్మాజీ, వేములకొండ ఉప్పలయ్య, జీడి వీరాస్వామి, పాలెల్లి సురేష్, నిద్ర సంపత్, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా తృతీయ మహాసభను జయప్రదం చేయండి

- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఈనెల 29, 30, డిసెంబర్ 1 తేదీలలో సూర్యాపేట లో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు కోరారు. గురువారం నేరేడుచర్ల లోని ఆ పార్టీ కార్యాలయం అరి బండి భవన్లో జిల్లా మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం పంట చేతికొచ్చి ధాన్యాన్ని రైతులు అమ్ముకునే సమయంలో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు అకాల వర్షాలతో, అధిక పెట్టుబడులతో పంట సరైన దిగుబడి రాక రైతాంగం నాన అవస్థలు పడుతుంటే, పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లేక, ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇవ్వకపోవడంతో రైతులు నష్టపోతున్నారని, ప్రభుత్వం



వెంటనే 500 రూపాయల బోనస్ ఇచ్చి సరైన గిట్టుబాటు ధర కల్పించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కోదమగుండ్ల నాగేష్ ,నీలా రామ్మూర్తి ,ఎస్కే ఆఫీస్, సట్టు శ్రీను, గుర్రం ఏసు, బొల్లిపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి: ఈనెల 29న సూర్యాపేటలో జరిగే సీపీఐ(ఎం) జిల్లాతృతీయ మహాసభ సందర్భంగా జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కమిటీ సమావేశం అనంతరం మహాసభల కరపత్రాన్ని ఆయన విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్, పార్టీ సీనియర్ నాయకులు ఎస్ జగన్ మోహన్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా, కే వెంకట్‌రెడ్డి, డి హరి నాయక్, జల తిరుపతయ్య, పొడి చెట్టు రాము, ఎం రాజు, ఎస్ లక్ష్మమ్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్: 29న సీపీఐ(ఎం) 3వ జిల్లా మహాసభ, 30న, డిసెంబర్1 తేదీలల్లో ప్రతినిధుల మహాసభలు జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని హుజూర్‌నగర్ అమరవీరుల స్మారక భవనంలో గురువారం సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం అనంతరం జిల్లా మహాసభల కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తంగెళ్ల వెంకటచంద్రచారి, షేక్ ఖాసీం, చందాల బిక్షం, సిద్దెల వెంకటయ్య, వెల్లం శెట్టి వీరస్వామి,నెట్టెం వెంకటేశ్వర్లు, చింతకుంట్ల సైదయ్య, బండి గోపి, తంగళ్ళ గోపరాజు, వెంకట్‌నారాయణ పాల్గొన్నారు.

రైతు శ్రేయస్సే సహకార సంఘాల ప్రధాన ధ్యేయం

- డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు

నవతెలంగాణ-తుంగతుర్తి

రైతు శ్రేయస్సే సహకార సంఘాల ప్రధాన ధ్యేయమని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. గురువారం అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో జెండాను ఎగరవేసి మాట్లాడారు. ఈ మేరకు సహకార సంఘాల బలోపేతంతోనే వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుందన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలతో పాటు ఎరువులు అందించడమే కాక రైతులు పండించిన పంటను కొనుగోలు చేస్తుందన్నారు. సహకార సంఘాలు రైతులకు అండగా నిలుస్తున్నాయి తెలిపారు.సొసైటీ బలోపేతం కోసం రైతులు సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ సీనియర్ ఇన్‌స్పెక్టర్ షేక్ బడే సాబ్, సొసైటీ సీఈఓ వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు రవీందర్‌రెడ్డి, మజీద్, రామనరసమ్మ, పూలమ్మ, రామచంద్రు, యాదగిరి సిబ్బంది ఉమేష్, మహేష్, యాదగిరి రైతులు తదితరులు పాల్గొన్నారు.

స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-చిలుకూరు

విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణ లోపలువురిని ఆకట్టుకున్నట్లు మండల ఎంఈఓ గురవయ్య అన్నారు గురువారం మండలంలోని బేతవోలు గ్రామంలో



జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం జరిగిన సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. అనంతరం విద్యార్థులు పలు రకాల సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా గ్రామంలోని పెద్దలందరిని ఆకర్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం ఎస్ కవిత పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గురువారం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా డి లావణ్య, ఎస్ విమల, జి ప్రమీల, ఎస్ సత్యనారాయణ లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ కళ్లెం విజయ జాంగిర్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి నసిరుద్దీన్, గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ ప్రత్యేక పూజలలో ప్రభుత్వ విప్ బీర్ల



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం ధాతర్ పల్లి చెరువునిండి అలుగుపారడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గ్రామస్తులు, రైతులతో కలిసి గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా యాదగిగుట్ట మండలం గొల్ల గుడిసెల వద్ద గొలుసుకట్టు కాల్వల మరమ్మతుల కోసం కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం ఓటిలను సందర్శించారు. తుర్కపల్లి మండలం వెంకటపూర్, మల్లాపూర్, సైదాపూర్ దిగువ ప్రాంతలకు వెళ్లే కాల్వను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మున్సిపల్ కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షులు బందారపు బిక్షపతి గౌడ్, బరిగే రామ్ చందర్, భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులపై చిన్నచూపు..



- అంతంత మాత్రంగానే చేప పిల్లల పంపిణీ
- నిధుల కేటాయింపుల్లో వివక్షత
- జిల్లాలో మత్స్యకారులకు తప్పని ఇబ్బందులు

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్రంలో ఆదాయాన్ని, ఉపాధిని కల్పించే రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న మత్స్య రంగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయి. నీలి విప్లవం అంటూ ఒకవైపు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నా. నిధుల కేటాయింపులో వివక్షత చూపుతున్నాయి. ఇది మత్స్యకారుల కుటుంబాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో మత్స్యకారులతోపాటు యువతకు ఉపాధి అవకాశాలను ఆదాయాన్ని పెంచే విధంగా నీలి విప్లవంపై ప్రత్యేక చర్యలు చేపట్టినప్పటికీ అవి నత్తనడక నడుస్తున్నాయి. మత్స్యకారుల పట్ల పాలకుల నిర్లక్ష్యం అడుగడుగునా కనబడుతోంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నీలి విప్లవం ద్వారా చేప పిల్లల పంపిణీ, ఫిష్ సీడ్ హేచరీస్ ఏర్పాటు, ఫిష్ కల్చర్ చెరువుల నిర్మాణం, రెగ్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టం యూనిట్లను, బయో ఫ్లోక్ యూనిట్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రోత్సాహకాలను అందించేందుకు ప్రణాళికలు రూపొందించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వము మత్స్య సంపదను పెంపొందించడానికి కృషి చేయడంలో భాగంగా చేప పిల్లల పంపిణీ పెద్ద ఎత్తున చేపట్టింది. ప్రస్తుతం కేంద్రము, రాష్ట్రము ఈ నిధుల కేటాయింపులో నిర్లక్ష్యంగా వహిస్తున్నాయి.



జిల్లాలో650 చెరువులు

యాదాద్రి భువనగిరి జిల్లాలో చేపల పెంపకానికి 650 చెరువులు అనుకూలంగా ఉన్నాయి. వీటిలో సుమారు 20 చెరువులకు నీటి కొరత ఉంది. జిల్లాలో 186 సొసైటీలు, పెద్ద ఎత్తున మత్స్యకారులు ఈ చేపల పెంపకంపై ఆధారపడి ఉన్నారు.

నామమాత్రంగా చేప పిల్లల పంపిణీ

ఈ చెరువులకు సుమారుగా మూడు కోట్ల చేప పిల్లల అవసరం ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం కోటి యాభై లక్షల చేపల పిల్లల కోసం ప్రణాళిక రూపొందించింది. నిధుల కొరత కారణంగా 70 లక్షలకు కుదించింది. చివరకు ఇప్పటివరకు 60 చెరువులలో 40 లక్షల చేప పిల్లలను మాత్రమే పంపిణీ చేశారు. రెండు కోట్ల 60 లక్షల చేప పిల్లలకు నేడు ఎగనామం పెట్టారని మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. ఈ చెరువులలో బొచ్చ, రోగు, మెంగల, బంగారు తీగ రకాలను పంపిణీ చేశారు. 80 ఎంఎం, 35 ఎంఎం సైజులలో చేపలను పంపిణీ చేశారు. 35 ఎంఎం చేప పిల్లల యొక్క డిమాండ్ అధికంగా ఉన్నప్పటికీ కమిషనర్ ఆఫీస్ నుండి తగినంతగా సరఫరా చేయలేదు.

జిల్లాలో ఫిష్ సీడ్ హేచరీస్ ఏర్పాటు చేయాలి: సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్



యాదాద్రి భువనగిరి జిల్లాలో చేపల పెంపకాన్ని ప్రోత్సహించాలి అందుకు తగినంత నిధులు కేటాయించడంతోపాటు నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేయాలి. జిల్లాలో గంధంమల్ల, బస్వాపురం రిజర్వాయర్ల వద్ద ఫిష్ సీడ్ హచరిస్ ఏర్పాటు చేయాలి. మత్స్యకారులకు ప్రోత్సాహం కింద వాహనాలతో పాటు ఫిష్ మార్కెట్లు ఏర్పాటు చేసి మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి. వారికి సబ్సిడీతో చేప పిల్లలను అందించాలి.

నాణ్యమైన విద్య, మంచి భోజనం అందించాలి



- జిల్లా కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

విద్యార్థులకు నాణ్యమైన విద్య, మంచి భోజనం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం, యాదగిరిగుట్ట మండలం సైదాపురం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ముందుగా జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పిల్లలతో కలిసి సరదాగా కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలకు మంచి విద్యను అందించి ఉన్నత స్థాయికి చేరేలా ఉపాధ్యాయులు విద్యను అందించాలన్నారు. మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు. విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులను ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను అర్థమవుతుందా అని విద్యార్థి, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ఈ సందర్భంగా కలెక్టర్ బహుమతులు అందజేశారు.

ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు



నవతెలంగాణ-బొమ్మలరామరం

ఐకేపి సెంటర్లకు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో ఐకెపి సెంటర్ ను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఉన్నది అంటూనే రైతులను మోసం చేస్తుందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని మార్కెట్లోకి తీసుకొచ్చి నెలరోజులు కావస్తున్న ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఎన్నికల ముందు మాటలు చెప్పి ప్రజలను మభ్య పెట్టారని, రైతుబంధు, రుణమాఫీ, చేస్తానని గొప్పలు చెప్పినా రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. క్వింటాలకు రూ.500 బోనస్ ఇస్తానని చెప్పిన మాట కూడా అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ర్యకల శ్రీశైలం, నాయకులు వెంకటేశం ,సల్లూరు కుమారు, పున్నమ్మ, రైతులు రామిరెడ్డి శాంతమ్మ,సత్తమ్మ రాజమణి భాగ్యమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ప్రభాకర్‌కు సన్మానం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

యాదాద్రి భువనగిరి జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌కి అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ ప్రభాకర్‌ని ఆలేరు మండల గ్రామీణ వైద్యులు మండల కేంద్రంలో గురువారం చాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు చింతకింది శివకిరణ్, ప్రధాన కార్యదర్శి అంకం శ్రీనివాస్, రాష్ట్ర ఈసీ మెంబర్ డాక్టర్ చింతకింది మురహరి, లక్ష్మయ్య, వెంకటేష్, వెంకటేష్, రాములు, నాగరాజు, వేణు, గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కు అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలం రామాజీపేట గురువారం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతులమీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కును కారింగుల విమలకి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కుండే సిద్ధులు, మాజీ ఉపసర్పంచ్ మొగిలిపాక శంకర్, కాంగ్రెస్ నాయకులు యాట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ నిర్మాణాన్ని పూర్తి చేయ్యాలి

- డీవైఎఫ్ఐ భువనగిరి పట్టణ కార్యదర్శి ఎండి.సలీం



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణం అర్బన్ కాలనీలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి సంబంధించి నిర్మాణం ఆగిపోయిన భవనంను డీవైఎఫ్ఐ భువనగిరి పట్టణ కమిటి ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగ భువనగిరి పట్టణ కార్యదర్శి యండి. సలీం మాట్లాడుతు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణంను పూర్తిచేసి పూర్తి స్థాయిలో వైద్యసేవలు ప్రారంభించాలని కోరారు. చాలా మంది వృద్ధులు పెద్ద ఆసుపత్రికి పోలేక ఇబ్బందిపడు తున్నారని తెలిపారు. భవన నిర్మాణం పూర్తి చేసి వైద్య సేవలు ప్రారంభిస్తే వారందరికి ఉపయోగంగ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపధ్యక్షులు రియాజ్, సాజిద్, మణికంట, సోహేల్ పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వరస్వామికి జలబిందెలతో పూజలు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ సూరమాంబ కంఠమహేశ్వరస్వామి ఉత్సవాల సందర్భంగా గురువారం గౌడ కులస్తులు జలబిందెలు తీసుకొని ఊరేగింపుతో స్వామివారిని అభిషేకించారు. అదే విధంగా హోమ కార్యక్రమం నిర్వహించారు. మోకు ముస్తాదుల పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు, గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్యగౌడ్, అధ్యక్షులు చింతకింది అంజయ్యగౌడ్, ఉపాధ్యక్షులు చెవగోని వెంకటేశ్‌గౌడ్, ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, ప్రధానకార్యదర్శి తొర్పునూరి వెంకటేశ్‌గౌడ్, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బత్తుల శ్రీశైలం, నాయకులు ఎంఎస్.గౌడ్, తొర్పునూరి బాబు, ఉష్కాగుల రమేశ్, తొర్పునూరి మల్లేశ్, ఉడుగు మల్లేశ్, రాజపేట అశోక్, పేరేపల్లి స్వామి, చెరుకు లింగస్వామి, తొర్పునూరి శ్రీను, ఉష్కాగుల శ్రీశైలం పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన మెస్ ఛార్జీలను పెంచాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎంఈఓకు వినతి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన మెస్ ఛార్జీలను పెంచాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని కోరుతూ గురువారం ఆలేరు మండల కేంద్రం లోని ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓ ఏ.లక్ష్మికి వినతి పత్రం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పెరుగుతున్న ధరలు అనుగుణంగా మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచాలని, పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని చెప్పారు. ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ పాత పద్ధతిలోనే విద్యార్థులకు మెస్ చార్జులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పేద మధ్యతరగతి విద్యార్థులు చదువును అభ్యర్థిస్తున్నారని తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా చేసిన పోరాటాలతో ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు మెస్ ,కాస్మోటిక్ చార్జీలను పెంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్ల గణేష్,దొరగల్ల రాజు,ప్రణయ్ మధ్యాహ్న బోజన వర్కర్స్ కాముని లక్ష్మి, పల్లెర్ల పద్మ,గంజి విజయలక్ష్మి,గణపురం మౌనిక,గంజి పరమేష్, పాషికంటి సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం



- ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ గంగాధర్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా, శిశు , వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి కే నరసింహ అధ్యక్షతన యాదాద్రి భువనగిరి జిల్లా కలక్టరేట్ సమావేశ మందిరంలో బాలల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం జరుపుకోవడం, ఇంతమంది పిల్లలు హాజరు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎవరైనా బాలలతో వెట్టి చాకిరీ చేయిస్తున్నట్లైతే అట్టి వారిని గుర్తించి 100 గల ఫోన్ నెంబర్ కు సమాచారం అందించాలన్నారు. అనంతరం పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి నరసింహ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పి యాదయ్య ఎసిపి రవి కిరణ్ రెడ్డి, జిల్లా బాలల సంక్షేమ సమితి ఛైర్మన్ బండారు జయశ్రీ, మున్సిపల్ చైర్పర్సన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు, సభ్యులు రోహిత, ఇస్తారి , శివరాజు, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ సిబ్బంది, బాల బాలికలు, పాఠశాల విద్యార్థులు, ఇతర అధికారులు, జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

చౌటుప్పల్: నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ అవ్వారు శ్రీనివాస్‌ప్రసాద్ అన్నారు. గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని చందన పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లోని విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో అన్ని రంగాల్లో ముందుండాలని తెలిపారు.  పిల్లలు సెల్ ఫోన్లకు బానిసలవుతున్నారని, సెల్‌ఫోన్ చూడకుండా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి నెహ్రూ గొప్పతనం గురించి పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అవ్వారు గోవర్ధన్, ఉపాధ్యాయినులు స్వప్న, పద్మ, గీత, రేణుక, అర్చన, జగదీశ్వరి, కవిత, రమ, దీప, లావణ్య, శ్రీలత పాల్గొన్నారు.



భువనగిరి: స్థానిక సాధన ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చాచా జీవిత చరిత్రపై వ్యాసరచన క్విజ్ డ్రాయింగ్ సింగింగ్ పోటీలను నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ జిట్టా ధనాపరెడ్డి మాట్లాడారు. దేశ భవిష్యత్తు నేటి విద్యార్థుల పైనే ఆధారపడి ఉందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జిట్టా సంగీత విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పుట్ట రవి మలిపెద్ది వెంకట్రెడ్డి స్వప్న భవాని పాల్గొన్నారు.

నెహ్రూ ఆశయ సాధనకు కృషి చేయాలి

భారతదేశ తొలి ప్రధాని, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఆశయ సాధనకు కృషి చేయాలని జనవిజ్ఞాన వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ కోరారు. గురువారం భువనగిరి జిల్లా కేంద్రంలోని బగాయత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగంపై కరపత్రాలు విడుదల, అనంతరం అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. బాల్యం నుంచే భారత రాజ్యాంగం పై, అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి వారం ఒక పాఠశాల/ కళాశాలలో భారత రాజ్యాంగం పై అవగాహన కల్పిస్తామన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్టా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగం అని అన్నారు. భారత రాజ్యాంగంను ప్రతి భారతీయుడు తప్పనిసరిగా గౌరవించా లన్నారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు, శ్యాంసుందర్, ప్రతిభ, వెంకటేశ్వర్లు, ఉమాదేవి, ప్రగతి, శ్యామల, వకుల, పురుషోత్తంరావు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ భువనగిరి పట్టణం గంజ్‌లోని ప్రభుత్వ బాలుర బాలికల పాఠశాల సంయుక్త ఆధ్వర్యంలో పాఠశాలలో బాలల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎస్. శ్యామసుందర్ మాట్లాడారు. బాల బాలికలు రేపటి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బాధ్యతతో చదువుపై తగిన శ్రద్ధ వహించి పురోభివృద్ధి సాధించాలన్నారు.



న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి. హరినాథ్ మాట్లాడుతూ బాలలు దేశ సంపదని గ్రామ స్థాయిలో వివిధ పనులలో ఉంచి వారి ప్రగతిని శూన్యం చేయొద్దని తెలిపారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్. జైపాల్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి. శంకర్ మాట్లాడుతూ న్యాయ సహాయం కావాల్సిన వారు కోర్టు భవన ప్రాంగణంలో ఉన్న న్యాయ సహాయ, సలహా కేంద్రాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యురాలు రేణుక, ఇంచార్జ్ ఉపాధ్యాయులు ప్రభాకర్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు అనేక రంగాలలో ప్రోత్సాహమిస్తూ వారి అభివృద్ధికి పాటు పడుతున్నట్లు తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా బాలలకు " బాల కార్మిక నిర్మూలన - విద్యార్థి పాత్ర ' అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి వారికి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మెమెంటోలను బహుకరించారు.

మోత్కూరు:మోత్కూర్ ఉన్నత పాఠశాలతో పాటూ పలు పాఠశాలలో బాలల దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. క్రీడలు సాంస్కృతి కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. పాఠశాలకు ఎక్కువ రోజులు హాజరైన విద్యార్థులకు ఉత్తమ విద్యార్థి పురస్కారాలకు బంగారు పతకాలను బహూకరించారు. ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దబ్బెటి శైలజ ఉపాధ్యాయులు టి అంజయ్య, ఈ రాంప్రసాద్ ధర్మారపు వెంకటయ్య, జె.ప్రవీణ్, కే శ్రీనివాస్, రామకృష్ణ, సుధీర్ లలితకుమారి, వెంకటాచారి, రవీందర్ రెడ్డి, రవికుమార్, స్వప్న, టి ఉప్పలయ్య, మరి జయశ్రీ, శశి కుమార్, వెంకటేశ్వర్లు, అశోక్, వెంకటరమణ, ఏ శంకర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



'మట్టిని అమ్ముకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

మండల పరిధిలోని కనుముకుల రెవెన్యూ పరిధి సర్వే నెంబర్ 130లోని సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న మట్టెనగుట్టను కొల్లగొట్టడానికి అక్రమ దారులకు ఇచ్చిన లీజును వెంటనే రద్దు చేయాలని, అక్రమంగా మట్టిని అమ్ముతున్న వారిపై చర్య తీసుకోవాలని, గుట్టను తొవ్వుతూ వరిచేలను కరాబు చేస్తూ, వృత్తిదారులను, ప్రజలను ఇబ్బంది పెడుతున్న లీజు దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎం), వృత్తి సంఘాలు, గ్రామ రైతులు, ప్రజల ఆధ్వర్యంలో అక్రమంగా తవ్వుతున్న గుట్టను పరిశీలించి నిరసన తెలిపి మాట్లాడారు. రైతులకు తమ గొర్రెల, మేకలను, అవులను, బర్రెలను, గేదెలను మేపుకోని వాటి ద్వారా తమ కుటుంబాలను పోషించుకోవడానికి ఉపయోగపడుతున్న గుట్టను అక్రమ దారులకు ఏ విధంగా లీజుకి ఇస్తారని వారు ప్రశ్నించారు. ఈ గుట్టను గతంలో భూమిలేని నిరుపేద ముస్లింలకు మూడు ఎకరాలు ఇచ్చారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము అధికారులు అక్రమంగా మైనింగ్ కోసమిచ్చిన లీజున రద్దు చేయాలని వెంటనే అక్రమంగా తవ్వుతున్న లీజుదారులు ఈ ప్రాంతాన్ని కాలిచేసి వెళ్లిపోవాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి నెలికంటి జంగయ్య, గ్రామ రైతులు, వృత్తిదారులు ప్రజలు కోట భూపాల్ రెడ్డి, బోయపెల్లి పురుషోత్తం రెడ్డి, సుక్క శంకరయ్య, సుక్క ఇస్తారి, సుక్క అచ్చయ్య, సామల నర్సిరెడ్డి, కోట జనార్ధన్ రెడ్డి, సుక్క ముత్తయ్య, కోట చిన్న భూపాల్ రెడ్డి, మంటిపల్లి ఐలయ్య, కొత్త యాదయ్య మంటిపల్లి రాములు, కే ఐల్ రెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలో దరఖాస్తులకు గడువు పొడిగింపు

- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అలైడ్ హెల్త్ సైన్సెస్ అడ్మిషన్ల కొరకు ఈ నెల 20వ తేదీ వరకు పొడగించినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ అక్టోబర్ 21న నోటిఫికేషన్ రావడం జరిగిందని, నవంబర్ 20 వరకు చివరితేదని, ఎంపిక ప్రక్రియ పూర్తి అయ్యేందుకు నవంబర్ 25వ తేదీ వరకు పూర్తవుతుందని, డిసెంబర్ 2 నుంచి తరగతుల ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ అనుబంధ ఆరోగ్య కోర్సులు 2 సంవత్సరాల డిప్లొమా కోర్సులు, అర్హత పరీక్ష ఇంటర్మీడియట్ మార్కులు. ఈ అడ్మిషన్లలో రిజర్వేషన్ నియమ నిబంధనల ప్రకారం (ఎస్సీ-శాతం, ఎస్టి -10 శాతం, బిసి ఎ-7 శాతం, బిసిబి-10శాతం, బీసీసి-1శాతం, బీసీడి-7 శాతం, బీసీ ఈ-4 శాతం మరియూ ఈ డబ్ల్యూ ఎస్ -10 శాతం). ఎస్‌టిలో అర్హత కలిగిన అభ్యర్థులు అందుబాటులో లేకుంటే, రిజర్వ్ చేయబడిన సీట్లు ఎస్సీ లేదా వైస్ వెర్సా వారికి అందుబాటులో ఉంచబడతాయని తెలిపారు. ట్యూషన్ ఫీజు రూ. సంవత్సరానికి 6000 చెల్లించాలనీ, ఈ మొత్తాన్ని బలహీన వర్గాల అభ్యర్థులకు సాంఘిక సంక్షేమ శాఖ (ఈ పాస్) ద్వారా తిరిగి చెల్లించబడుతుందనీ తెలిపారు. ఈ కోర్సు చేసిన విద్యార్థులకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో, ఉద్యోగాలు అవకాశాలు ఉంటాయన్నారు. విద్య అర్హతలు బైపిసి గ్రూప్‌తో ఇంటర్మీడియట్ అందుబాటులో లేకపోతే ఎంపీసీ గ్రూప్ లేకపోతే ఇతర గ్రూప్ ఇంటర్మీడియట్ పరిగణించబడుతుందనీ తెలిపారు. 2 సంవత్సరాల డిప్లొమా కోర్సు కొరకు ప్రభుత్వ మెడికల్ కాలేజ్ యాదాద్రి నందు డి ఎ ఎన్స్ 30 సీట్లు (డిప్లొమా ఇన్ అనస్తీషియా టెక్నీషియన్). డి ఈ సి జి 30 సీట్లు (డిప్లొమా ఇన్ ఈసిజి) ఉన్నాయని తెలిపారు. ఈ కోర్సు కొరకు దరఖాస్తులను పారామెడికల్ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని www.tgpmb.telangana.gov.in వెబ్ సైట్ నందు మరియు దరఖాస్తులను పూరించి అన్ని అర్హత ఉన్న సంబంధిత పత్రాలతో 20.11.2024 లోపు ప్రిన్సిపాల్, ప్రభుత్వ మెడికల్ కాలేజీ యాదాద్రి భువనగిరి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. అడ్మిషన్లకు సంబంధించిన ఏవైనా సందేహాల కోసం టిజి పిఎంబి, మెయిల్: secy_pmb@telangana.gov.in లేదా 040-24653519కు సంప్రదించాలని కోరారు.

ఇండియా మిషన్ ఆస్తులు అమ్మితే చర్యలు తప్పవు



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి ఇండియా మిషన్ ఆస్తులను అమ్మితే చర్యలు తప్పవని ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా అధ్యక్షులు ఎం ఐజాక్, సెక్రెటరీ అంకరి కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని ఇండియా మిషన్ స్కూల్ కాంపౌండ్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 11 ఫీల్డ్‌ల నుండి వచ్చిన ప్రతినిధులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థలాన్ని అమ్మేందుకు కొంతమంది ప్రయత్నం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వెంటనే ఆ ప్రయత్నాన్ని విరమించుకోవాలన్నారు. ఎంతోమంది మిషనరీలు కష్టపడి ఈ స్థలాన్ని దేవుని సేవ కోసం వైద్య విద్యాభివృద్ధి కోసం కేటాయించారని అలాంటి స్థలాన్ని కొంతమంది అడ్డదారిలో కాగితాలు సృష్టించి స్వార్ధం ప్రయోజనాల కోసం అమ్మడానికి ప్రయత్నం చేస్తున్నట్లు వారు ఆరోపించారు. ఇప్పటికైనా ఆ ప్రయత్నాన్ని విరమించుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా డైరెక్టర్ లు, కలువలు డిక్, ప్రతినిధులు ధనుంజయ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఇండియా మిషన్ స్కూల్ కరస్పండెంట్ జూడ, ఎఫ్ ఈ సి కోశాధికారి వల్లూరి ప్రభాకర్ తో పాటు పాస్టర్లు సంఘ పెద్దలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | నవంబర్ 15, 2024 | www.navatelangana.com

సీపీఐ (ఎం) మండల కార్యదర్శిగా రాచకొండ వెంకట్ గౌడ్




నవతెలంగాణ- నకిరేకల్

సీపీఐ (ఎం) నకిరేకల్ మండల కార్యదర్శిగా మండలంలోని నడిగూడెం గ్రామానికి చెందిన రాచకొండ వెంకట్ గౌడ్ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం పట్టణంలోని పద్మశాలి భవనంలో జరిగిన ఆ పార్టీ మండల మహాసభలో 17 మంది మండల కమిటీ సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులుగా కొప్పుల అంజయ్య, అక్కనపెల్లి సైదులు, ఆకుల భాస్కర్, ఎరకలి అంజయ్య, వంటే పాక వెంకటేశ్వర్లు, వంటే పాక కృష్ణ, బౌరోజు ఇందిర, చెన్న బోయిన నాగమణి, సాకుంట్ల నరసింహ, గింజల లక్ష్మి, బొడ్డుపల్లి లక్ష్మీ నరసయ్య, పాలడుగు పరమేష్, బండమీది ఎల్లయ్య, పుట్ట ముత్తి రాములు, జిల్లా ఉపేందర్, యానాల వెంకట రంగారెడ్డి ఎన్నికయ్యారు. నూతన కార్యదర్శి వెంకట్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ నకిరేకల్ మండలంలో పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానన్నారు.

నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించిన బుసిరెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



భారతదేశ మొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా గురువారం మండలకేంద్రంలో నెహ్రూ చిత్రపటానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండురంగారెడ్డి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ పిల్లల అభివృద్ధి, విద్య , శాస్త్రీయ పురోగతిలో ఆయన గొప్ప పాత్ర పోషించారని కొనియాడారు. దేశ నిర్మాణానికి ఆయన చేసిన విశేషమైన సేవలను స్మరించుకోవడమే కాకుండా దేశంలోని యువతరం పట్ల ఆయనకున్న గాఢమైన ఆప్యాయతను గుర్తుచేస్తుందని తెలిపారు.

ఎర్రజెండా వైపు ప్రపంచం చూపు

- **సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి**

. నవ తెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



రానున్న కాలం ఎర్రజెండాదని ప్రపంచం ఎర్రజెండా వైపు చూస్తుందని సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. గురువారం నార్కట్ పల్లి మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలోని వినాయక ఫంక్షన్ హల్ లో ఇమామ్ ఖాన్ నగర్ రాచమల్లరామచంద్రం, గట్టిగుండ్ల రాములు ప్రాంగణంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు. ఎస్ ఆర్ వెంకటేశ్వర్లు, జాల యాదమ్మ అధ్యక్షతన. ఎనిమిదవ మండల మహాసభ నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను సీనియర్ నాయకులు శ్రీ రామో జు వెంకటేశ్వర్లు ఎగురావేశారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామ గ్రామాన ప్రజలను సమీకరించి పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదాన్ని మతతత్వాన్ని ప్రజలలో పెంచి పోషిస్తూ దేశ సమాఖ్యత సమగ్రతను దెబ్బతీస్తున్నారని ఆవేదనను వెలిబుచ్చారు. భారత రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసి ప్రజలహక్కులను కాలరాయాలని చూస్తున్నారని, ప్రజలందరినీ అశాస్త్రీయమైన సనాతన పద్ధతుల వైపు నడిపిస్తున్నారని ఈ విదానాలకు వ్యతిరేకంగా ప్రజలలో శాస్త్రీయ మైన ఆలోచనలు పెంచాలని తెలియజేశారు. జమిలీ ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను కాల రాయాలని చూస్తున్నదని, ఈ విధానాన్ని సీపీఐ(ఎం) పూర్తిగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం వైపు బీజేపీ అడుగులు వేస్తుందని మోడీ పాలనలో మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరుగుతున్నాయని మహిళలకు భద్రత కరువైందన్నారు కొన్ని రాష్ట్రాలలో స్త్రీలపై హత్యలు అత్యాచారాలు దాడులు విపరీతంగా జరుగుతున్నాయన్నాయని ఆవేదన వెలిబుచ్చారు, మరోవైపు నిరుద్యోగం పెరిగిపోయిందని ప్రజలకు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని 10 సంవత్సరాల బిజెపి పాలనల్లో నిరుద్యోగం పెరిగిందని, డీజిల్ పెట్రోలు, నిత్యవసర వస్తువులు ధరలు పెరిగియాని ఈ విధానాలకు వ్యతిరేకంగా మహిళల రక్షణ కోసం, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం, పెరిగిన ధరలను అరికట్టాలని ప్రజలందరూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరాటాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీలను, వాగ్దానాలన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ అందరికీ చేయాలని , రైతు భరోసా వెంటనే రెండు పంటలకు సంబంధించినది అందించాలనిఅన్నారు. ఇండ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పనులు పూర్తి చేసి. ప్రతి ఎకరానికి నిరు అందించాలన్నారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ మహిళలు నేటికీ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రానున్న కాలంలో మహిళా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు చింతపల్లి బయన్న,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శ కుమ్మరి శంకర్,, మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య ,దండు రవి, కల్లూరి కంఠమహేశ్వర్ ,నన్నేసాహెబ్, భగవత్ రెడ్డి, రామచంద్రం ,సోమన బోయిన సైదులు, మంద గోపాల్, నాయకులు అర్థం శ్రీనివాస్, దండు శంకర్, నాగ రాజు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు: ఎమ్మెల్యే

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నట్టు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. గురువారం గుట్టలో సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. తుర్కపల్లి-39, బొమ్మలరామారం-52, రాజపేట-28, యాదగిరిగుట్ట పట్టణం-52, ఆలేరు-24, మోట కొండూరు-20, గుండాల-39, ఆత్మకూరు-34 మంది లబ్దిదారులకు చెక్‌లు అందచేశారు.

ఆదర్శ పాఠశాలలో చట్టాలపై అవగాహన

నవతెలంగాణ- శాలిగౌరారం



మండలంలోని వల్లాల గ్రామంలో ఆదర్శ పాఠశాలలో చట్టాలపై అవగాహనా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఎక్స్ అఫీషియల్ చైర్మెన్, మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో సివిల్ జడ్జి షేక్ అరిఫ్ వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు..బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పులిజెర్ల శంభయ్య వివాహిత వయసు, కౌమారదశ , చట్టాలపై అవగాహన కల్పించారు. సిఐ కొండల్ రెడ్డి డ్రగ్స్, మత్తు పదార్థాలు, పోక్స్ చట్టాలపై అవగాహన కల్పించారు. శాలిగౌరారం సబ్ ఇన్‌స్పెక్టర్ సైదులుచిన్న పిల్లలకు మోటార్ వాహనాలను ఇవ్వకూడదని, ఆడపిల్లలను ఏడిపించడం వివిధ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలకు గురికావాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లాల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణమోహన్ ,వైస్ ప్రిన్సిపల్ సంధ్యారాణి , సత్యనారాయణ పాల్గొన్నారు.

మునుగోడు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రవి



నవతెలంగాణ- మునుగోడు

మునుగోడు ఎస్సైగా బాధ్యతలు నిర్వహించిన చందా వెంకటేశ్వర్లు ను హెడ్ క్వార్టర్స్కు అటాచ్ చేయగా గురువారం ఇరుగు రవి మునుగోడు ఎస్సైగా బాధ్యతలను స్వీకరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామాలలో ఎలాంటి అవాంఛన్య సంఘటనలు చోటు చేసుకోకుండా ఎప్పటికప్పుడు తమ సిబ్బందితో ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అక్రమ మద్యం అమ్మకాలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక నిఘ ఏర్పరుస్తామని తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగి విధంగా వ్యవహరిస్తే ఎంతటి వారనైనా సహించేది లేదని హెచ్చరించారు . నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సైకి స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

3రోజులు సీసీఐ కొనుగోలు కేంద్రం బంద్

నవతెలంగాణ- శాలిగౌరారం

మండలంలోని మాదారం లోని టీఆర్ఆర్ కాటన్ మిల్ లో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని నేండి మూడు రోజులపాటు బందు చేస్తున్నట్టు మార్కెట్ కార్యదర్శి చీనానాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి సోమవారం రోజు నుంచి కొనుగోళ్లు ప్రారంభిస్తామని తెలిపారు.

మిత్రుని కుమార్తె వివాహానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని ఏవీఎం పాఠశాల 1993 ఎస్ఎస్ సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు, అమృత ట్రస్ట్ సంయుక్తంగా 20 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో చనిపోయిన తమ మిత్రుడు కోలా కృష్ణ కుమార్తె శ్రీజ వివాహం సందర్భంగా రూ.87 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో లక్ష్మీదేవి, శ్రీదేవి, కృష్ణ, వరమ్మ రామయ్య, పోతుల యాదగిరి, పూర్వ విద్యార్థుల ప్రతినిధులు మైనంపాటి శ్రవణ్ కుమార్ రెడ్డి, పన్నాల మధు, కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి, శేషగిరి, కీసర రవి, జ.నరేందర్, వి.యల్ సంతోష్, కన్నయ్య, రాంబాబు, అబ్బగోని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శివాలయం పూజారికి గాయాలు

నవ తెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పూజారిగా పనిచేస్తున్న అభిషేక్ దీక్షిత్ కు ప్రమాదవశాత్తు మంటలను గాయాలు అయిన సంఘటన చోటుచేసుకుంది శివాలయం చైర్మెన్ ఉప్పల రమేష్ తెలిపిన వివరాల ప్రకారం ..ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అభిషేక్ దీక్షిత్ శివాలయంలో గత కొంతకాలంగా అర్చకుడిగా పని చేస్తున్నాడు. శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా గురువారం శివాలయం గర్భగుడిని ఫ్లోర్ క్లీనర్ కెమికల్ తో శుభ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తు రోజు వెలిగించే దీపపు మంట పూజారి దోతికి అంటుకుందని, మంటలు అంటుకున్న దోతిని విప్పుతున్న సమయంలో ఆ మంటలు చేతికి, కాళ్లకు అంటుకోవడం వల్ల పూజారికి స్వల్ప గాయాలయ్యాయని వివరించారు. పోలీసులకు సమాచారం అందించి వెంటనే చికిత్స నిమిత్తం పట్టణంలోని శ్రీకృష్ణ నర్సింగ్ హోమ్ లో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పూజారి ఆరోగ్యం నిలకడగా ఉందని వివరించారు.

ఇంటికో మనిషి-ఊరుకో బండిగా చలో మిర్యాలగూడకు తరలి రావాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం**

నవతెలంగాణ- చండూరు



డిసెంబర్ 2న మిర్యాలగూడలో జరిగే సీపీఐ(ఎం) బహిరంగ సభకు ఇంటికో మనిషి బి ఊరుకో బండి చలో మిర్యాలగూడకు తరలిరావాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని బోడంగి పర్తి గ్రామంలో మిర్యాలగూడ జరిగే బహిరంగ సభకరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఇంటింటికి తిరిగిప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వలన పారిశ్రామిక, వ్యవసాయరంగం తీవ్రంగా దివాలా తీసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు మెని ఫెస్టోలో ఇచ్చిన ఆరు పథకాలను అమలు చేయాలన్నారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులేనని ఆయన అన్నారు.బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలపై భవిష్యత్తులో ప్రజలను సమీకరించి చైతన్యం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, బోడంగపర్తి గ్రామ శాఖ కార్యదర్శి గౌసియా బేగం, నాయకులు ఈరటి వెంకన్నగిరి,సైదులు, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో టీడీపీ పూర్వ వైభవానికి కృషి



టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, పార్టీ పాలకవర్గ సభ్యుడు నన్నూరి నర్సిరెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

తెలంగాణలో టీడీపీ పూర్వ వైభవానికి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పార్టీ పాలకవర్గ సభ్యుడు నన్నూరి నర్సిరెడ్డి అన్నారు. గురువారం యాదగిరిగుట్టలో ఆలేరు నియోజకవర్గ టీడీపీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రం స్థాయి మండల స్థాయి గ్రామ స్థాయిలో కమిటీలు పునర్నిర్మాణం చేసి తెలుగుదేశం పార్టీని తెలంగాణలో శక్తివంతమైన పార్టీగా రూపొందిస్తామన్నారు. టీటీడీ బోర్డు మెంబర్‌గా అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి జాతీయ ప్రధాన కార్యదర్శి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు, భువనగిరి పార్లమెంటరీ పార్టీ హడ్ హక్ కమిటీ కన్వీనర్ కృష్ణాచారి,ఆలేరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ రేగు బాల్ నర్సింహ, జనగాం నియోజకవర్గ ఇన్చార్జ్ రాముని హరీష్ యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు మచ్చ నరసింహ గౌడ్ ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్ పట్టణ శాఖ అధ్యక్షుడు చిత్రల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ముకర్ల శ్రీశైలం యాదవ్ బోనగిరి పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులు అనంతల నరసింహారెడ్డి తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుండా భాస్కర్ గుండాల మండల పార్టీ అధ్యక్షులు పొలాస వెంకన్న మోట కొండూరు మండల పార్టీ కార్యదర్శి గడ్డం అంజయ్య గౌడ్ నాయకులు కోర్నే బాబురావు రాచర్ల నరసింహులు భోగ సంతోష్ ఎడపల్లి సత్తయ్య సీసరాజు గౌడ్ మహిళా నాయకురాలు ఆకుల పద్మ అండాలు గుర్రం వసంత బొట్ల రామచందర్ సాయి తేజ పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందించిన క్రీడల శాఖ అధికారి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



సంగారెడ్డి జిల్లా కేంద్రంగా ఈనెల 5, 6, 7 తేదీలలో జరిగిన 68వ, ఎస్‌జిఎఫ్ అండర్17 రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టు ద్వితీయ స్థానంలో నిలిచిందనీ యాదాద్రి భువనగిరి జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ధనుంజయులు తెలిపారు. ఈ యొక్క టోర్నమెంట్లో ఖేలో ఇండియా ఆలేర్ హాకీ క్రీడాకారులు అయినటువంటి గడ్డం సందీప్, బిర్రు సాయి గణేష్, నోముల సాయి గణేష్ లు ఉత్తమ ప్రదర్శన ప్రదర్శించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ఉదేశిస్తూ ఇంకా ఉన్నత శికరాలకు అందుకోవాలని, జాతీయ, అంతర్ జాతీయ స్థాయి లో రాణించాలని ఉత్తమ ప్రతిభను ప్రదర్శిస్తు ఇంకా ఎన్నో పతకాలను సాధించాలని హాకీ క్రీడలో ఇంకా ఎన్నో మెలుకువలు నేర్చుకొంటూ ప్రగతి పదం లో మన యాదాద్రి- భువనగిరి జిల్లా పేరు ని నలదిశాల వ్యాపించేలా కష్ట పడి ముందుకు సాగాలని కోరారు. ఖేలో ఇండియా సెంటర్ ఆర్ మురళి హాకీ కోచ్ విద్యార్థులకు గేమ్ లో మంచి మెలుకువలు, మంచి శిక్షణ ఇవ్వాలని కోరుతూ మన యాదాద్రి- భువనగిరి జిల్లా నందు ఆలేరు లోని ఖేలో ఇండియా సెంటర్ పేరును ఉన్నత స్థానలో అభివృధి లో నడపాలని ఇంకా ఏంతో మంది విద్యార్థిని, విద్యార్థుల కు మంచి క్రీడల పట్ల మంచి శిక్షణా ఇస్తూ క్రీడల స్ఫూర్తి నివ్వాలని కోరారు.

కథా రచన పోటీలో తాటికల్ విద్యార్థి స్టేట్ ఫస్ట్

నవతెలంగాణ-నకిరేకల్



బాలల దినోత్సవం సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ నిర్వహించిన రాష్ట్రస్థాయి కథారచన పోటీలో మండలంలోని తాటికల్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని ఆకిటి ఆశ్రిత రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి మేక నాగయ్య తెలిపారు. ఆశ్రిత రచించిన 'నేను డాక్టర్ నవుతా' అనే కథ రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం పొందిందన్నారు. తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన బాలల దినోత్సవ కార్యక్రమంలో తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు ఆచార్య అలేఖ్య పుంజాల, తెలంగాణ రాష్ట్ర గీతం రచించిన లోక కవి అందెశ్రీ చేతుల మీదుగా మూడు వేల రూపాయల నగదు, ప్రశంసా పత్రం జ్ఞాపిక అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ బహుమతి పొందిన ఆశ్రితను, గైడ్ టీచర్ సాగర్ల సత్తయ్య ను అభినందించారు. ఆశ్రితను అభినందించిన వారిలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రజ్ఞాపురం వెంకన్న, పండుగ తిరుమలయ్య, మోసంగి హరీష్ చంద్ర, మార్త రాములు, నర్రా వెంకటరెడ్డి, లొట్లపల్లి కోటయ్య, నూకల జానయ్య ఉన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి



నవతెలంగాణ- కేతేపల్లి

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారు రైతులకు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.సహకార బ్యాంక్ వార్షికోత్సవాలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి వార్షికోత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పడిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ బోల వెంకట్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి సభ్యులు కోట మల్లికార్జున రావు ,కాంగ్రెస్ పార్టీ , మండల అధ్యక్షుడు కంప సాటి శ్రీనివాస్ యాదవ్ , నాయకులు బొజ్జ సుందర్, జతంగి వెంకట నరసయ్య యాదవ్ ,కోట పుల్లయ్య ,కత్తుల వీరయ్య , మహేందర్ రెడ్డి , ముత్తయ్య పాల్గొన్నారు.

హామీల అమలు చేతకాక అరెస్టులు

- **మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కొణతం యాకుబ్ రెడ్డి**

నవతెలంగాణ-మోత్కూర్

కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీల అమలు చేతకాక అక్రమ అరెస్టులకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కొణతం యాకుబ్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాలన పట్ల కనీసం అవగాహన లేదని, తన సొంతనియోజకవర్గంలో అయిన ప్రజలమద్దతు లేకపోవడం సిగ్గుసిగ్గుఅన్నారు. ఫార్మా కంపెని ద్వారా తమ ప్రాంతం పాడుకావద్దని నిరసన తెలిపిన రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధిష్టానంమెప్పుకోసం అక్రమ సంపాదన సంపాధించి ఢిల్లీకి పంపడం. రేవంత్‌రెడ్డి గురువుచంద్రబాబు సూచనమేరకు బీఆర్ఎస్ నాయకుల అక్రమఅరెస్టులు చేయించడంతప్పా ప్రజలకు ఉపయోగపడే ఒక్కపని కూడా రేవంత్ ప్రభుత్వం చేయడం లేదన్నారు.

సహకార సంఘం జెండావిష్కరణ

నవతెలంగాణ-మోత్కూర్

71వ అఖిలభారత సహకార వారోత్సవాల్లో భాగంగా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయ ఆవరణలో గురువారం సంఘం చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు, సహకారసంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం బ్రాంచ్ మేనేజర్ అమరేందర్ రెడ్డి, గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, పురుగుల మల్లయ్య, సీఈఓ వరలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్ర గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవినిమల్లు, పురుగుల వెంకన్న, మందుల సురేష్, బయ్యని రాజు పాల్గొన్నారు.

జానిమియా కవితలతో విద్యార్థుల్లో చైతన్యం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జానిమియా కవితలు విద్యార్థులను చైతన్యం కలిగించే విధంగా ఉండడమే గాక,పరిజ్ఞానం అందించే విధంగా ఉన్నాయని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో గురువారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జానిమియా రచించిన బాల గేయాలు పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, పూల నాగయ్య, వెంకటేష్, నాగేంద్ర స్వామి, సైదులు, శ్రీధర్, హేమలత, సుధారాణి, మేఘరాజు, మల్లేష్‌లతో పాటు, విద్యార్థులు, ఎన్ సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో విశేష పూజలు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండల పరిధిలోని వెంకటాపురంలోగల శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామీ ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ద్వారతోరణ, ధ్వజకుంభ ఆరాధన, మూర్తి కుంభారాధన, చతుస్థానార్చన, నిత్యాహెూమాలు, సుదర్శన నారసింహ ఇష్టి,పూర్ణాహుతి,బలిహరణం, నివేదన, తీర్థప్రసాద గోష్ఠి, కార్యక్రమాలు వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

సీసీఐలలో సమస్యలు తలెత్తకుండా చూడాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

పత్తి కొనుగోలు కేంద్రాలు (సీసీఐ)లో రైతులకి సమస్యలు తలెత్తకుండా చూడాలని, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం శ్రీ మల్లికార్జున కాటన్ జిన్నింగ్ మిల్లులో ప్రత్తి కొనుగోలు (సీసీఐ) కేంద్రాన్ని సందర్శించి, రైతులను కలిసి అక్కడ నిర్వాహకులతో మాట్లాడి కొనుగోలు కి సంబంధించిన పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు రాకుండా చూడాలని అక్కడి నిర్వాహకులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చిన మా దృష్టికి తీసుకురావాలని, పైధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్థామని రైతులకు భరోసా ఇచ్చారు.

టీటీడీ కల్యాణ మండపం సందర్శన

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీలో గల తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపాన్ని తిరుమల తిరుపతి పాలక మండలి నూతనంగా ఎన్నికైన నన్ను నర్సిరెడ్డి సందర్శించి కళ్యాణం మండపాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కళ్యాణమండపం యొక్క అవసరాలు మరియు సిబ్బందిని అడిగి భవనం యొక్క న్యాస్యత ఇతర కార్యక్రమాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బంది కళ్యాణమండపం శిథిలా వ్యవస్థకు చేరిందని తమకు ఆరు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుందారం కృష్ణ చారి, బచ్చు శ్రీనివాస్ గుప్తా, రామిని హరీష్, సైదులు, రమేష్, పాండు ధనుంజయ్, కనకరాజు, రేగు బీరప్ప, కల్లూరు నవీన్, విద్య సాగర్, ఆంజనేయులు, రాములు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. గురువారం జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం సుధీర్ అధ్యక్షత వహించగా.. అతిథులుగా మున్సిపల్ కమిషనర్ పి రామానుజా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేఖ సిడబ్ల్యూసి చైర్మెన్ బండారు జయశ్రీ, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ శెట్టి బాలయ్య బట్టు రామచంద్రయ్య, రత్నాపురం బలరాం, మాటూరు బాలేశ్వర్, జంపాల అంజయ్య, కూర వెంకటేశం, రోటరీ క్లబ్ అధ్యక్షులు కరిపే నర్సింగబాలేశ్వర్, బండారు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'అన్ని దానాల్లో నూ అన్న దానం గొప్పది'

నవతెలంగాణ-భువనగిరి

అన్నిదానాల్లో అన్నదానం గొప్పదని భువనగిరి పట్టణ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ అన్నారు. గురువారం భువనగిరి పట్టణంలోని స్థానిక సంతోష్ నగర్ అఖిల్ ఫాస్ట్ ఫుడ్ వద్ద ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా చిల్డ్రన్స్ డే, జోహన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్.ఎండీ అఖిల్, ఎండీ జలీల్, రిజవాన్, అవైస్ చిస్తీ డాకొరి నిరంజన్ పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం భువనగిరి పట్టణ కేంద్రంలో భువనగిరి పార్లమెంట్ అడోహక్ కమిటీ అధ్యక్షులు మందారపు కృష్ణ చారి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుమల తిరుపతి దేవస్థాన పాలక మండలి సభ్యులు జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భువనగిరి టౌన్ అధ్యక్షులు బస్సు శ్రీనివాస్ గుప్తా, మండల అధ్యక్షులు రమేష్ యాదవ్, సురకంటి జంగారెడ్డి, భాస్కర్ రెడ్డి, కల్లూరి నవీన్, బైరు లక్ష్మయ్య, విద్యాసాగర్,సైదులు,ఆరెపల్లి రాము, మట్ట పండు, ధనుంజయ, పాండు, రేగు బీరప్ప, యాది రెడ్డి, నాగమల్లమ్మ ఆంజనేయులు,పబ్బు వెంకట్, మీసాల మహేష్ లు పాల్గొన్నారు.

రామాలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలంలోని సాయిగూడెం గ్రామంలో గురువారం శ్రీ సీతరామచంద్ర స్వామి దేవాలయంలో ధర్మ జాగరణ కమిటీ, హిందూ సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో రక్షణ కొరకై సీసీ కెమెరాలు, దాత బీజనీ బాలరాజు సహకారంతో ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన బాలరాజుకి కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, గ్రామశాఖ అధ్యక్షుడు జి సుధీర్, ధర్మజాగరణ కమిటీ సభ్యులు మధుసూదన్ రెడ్డి, పుట్ట పవన్, ఉదరి రాములు, మహేందర్ రెడ్డి, సిఎచ్ రవి, నగేష్ ,కె గణేష, శివకృష్ణ, మల్లేష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన సీఐ

నవతెలంగాణ-తిరుమలగిరి



మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వరి ధాన్యాల కొనుగోలు కేంద్రాలను సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రఘువీర్ రెడ్డి ,తిరుమలగిరి ఎస్సై సురేష్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ రైతులు సెంటర్ ఇన్చార్జిలకు సహకరించాలని ,సెంటర్ ఇన్చార్జి రైతుల కు సహకరించి ప్రభుత్వం కేటాయించిన మద్దతు ధరలకు విక్రయించాలని సూచించారు. అలాగే కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరిగినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

నెల్లిబండ అంగన్వాడీ కేంద్రంలో బాలల దినోత్సవం

నవతెలంగాణ -నకిరేకల్



మండలంలోని నెల్లిబండ అంగన్వాడీ కేంద్రంలో బాలల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఆటపాటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒగోడు సెక్టార్ సూపర్వైజర్ భవాని, అంగన్వాడి టీచర్ సుభాషిని, ఆయా వెంకటమ్మ, తల్లులు పాల్గొన్నారు.

వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు టేబుల్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోవాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ రీజన్ చైర్మన్ దేవరశెట్టి సత్యనారాయణ, కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు గుండా నరేందర్ కరుణ, ప్రధాన కార్యదర్శి వీరవల్లి రఘునాథ్, సహాయ కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వర్లు, సభ్యులు మీలా సత్యనారాయణ, పారేపల్లి రవి, పాఠశాల ప్రిన్సిపాల్ అరుణారాణిపాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు భరోసా కరువు

- ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మెన్ మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలోని రైతులందరికీ రుణమాఫీ చేయకుండా, రైతుబంధు, రైతుబీమా అందించకుండా రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించకుండా, రైతులను గోస పెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు భరోసా కరువైందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో 70శాతం దాన్యాన్ని దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడిందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 10 నెలలలో ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు కోరే బిక్షపతి మండల నాయకుడు మామిడి శ్రీనివాస్ రెడ్డి, సామ తిరుమలరెడ్డి, గర్దాస్ లింగయ్య నిమ్మల దశరథ, వెంకటరెడ్డి, ఉపేందర్ పాల్గొన్నారు.



డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులుగా గణేష్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులుగా ఆలేరు పట్టణానికి చెందిన భువనగిరి గణేష్, జిల్లా కమిటీ సభ్యులుగా వడ్డెమాను విప్లవ్ గురువారం ఎంపికయ్యారు. ఈనెల 11న వలిగొండలో జరిగిన డివైఎఫ్ఐ జిల్లా మహాసభలో ఆలేరు పట్టణానికి చెందిన బోనగిరి గణేష్ ను జిల్లా ఉపాధ్యక్షులుగా వడ్డేమాన్ విప్లవ్ ను జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా యువజన సంఘం నాయకులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బోనగిరి గణేష్, వడ్డేమాన్ విప్లవ్ లు మాట్లాడుతూ ఆలేరు ప్రాంతంలో యువజన సమస్యలపై భవిష్యత్తులో పోరాటాలు నిర్వహించి, సమస్యల పరిష్కారానికై బలమై యువజన ఉద్యమం నిర్మించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్యపై నిరంతరం పోరాటాలు చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో నిరుద్యోగ భృతి కోసం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ధాన్యం కొనుగోలు చేయకపోతే కఠిన చర్యలు



- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవ తెలంగాణ- నకిరేకల్

సరైన తేమ శాతంతో దాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చినప్పటికీ సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేయనట్లయితే కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. గురువారం మండలంలోని చందుపట్ల, తాటికల్ గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా చందుపట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ తేమశాతాన్ని ,కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని పరిశీలించి కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ సరైన తేమ శాతంతో ధాన్యం వస్తే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని చెప్పారు. ఆలస్యం చేసినట్లయితే ధాన్యం తేమశాతం పెరిగి, వర్షం వస్తే తడిసిపోయే అవకాశం ఉందని, ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాటికల్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అక్కడ తేమశాతాన్ని, ఇప్పటివరకు కేంద్రానికి వచ్చిన ధాన్యం, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. దొడ్డు, సన్న రకాలు వేరువేరుగా తీసుకోవాలని ఎట్టి పరిస్థితులలో ధాన్యాన్ని కలపవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలోజిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, డిటిసిఎస్ జ్యోతి, తహసిల్దార్ ఎస్ కే జమీరుద్దీన్ ఉన్నారు.

సమగ్ర సర్వేను పకడ్బందీగా చేపట్టాలి- కలెక్టర్

చిట్యాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుటుంబ సమగ్ర సర్వే ను అధికారులు సిబ్బంది పకడిబందిగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. గురువారం చిట్యాల మున్సిపాలిటీ లో గల పలు వార్డులలో సమగ్ర సర్వే ను సిబ్బంది చేపడుతుండడంతో ఆమె పరిశీలించారు. ప్రతి ఒక్కరు అధికారులు తమ దగ్గరికి వచ్చినప్పుడు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా కుటుంబంలో ఉన్న సభ్యుల వివరాలు ఇచ్చి సహకరించగలరని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కృష్ణ, కమిషనర్ పి వీరేందర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి

మండల కేంద్రం చౌరస్తాలో జర్నలిస్టులు ఏర్పాటు చేసిన నూతన ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిదని జర్నలిస్టు బాధ్యతతో పని చేస్తేనే నిజాలు బయటికి వస్తాయని, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తూ ప్రజా సమస్యలపై సృజనాత్మక స్టోరీలను అందిస్తూ మరుగున పడ్డ నిజాలను బయటకు తీయడం అది ఒక జర్నలిస్టుకే సాధ్యమని పేర్కొన్నారు. ప్రతి జర్నలిస్టు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే అర్హులైన జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని వారికి స్థలం, స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, తహసీల్దార్ హరిప్రసాద్,నాయకులు కందుకూరి లక్ష్మయ్య, ధరావత్ జుమ్మిలాల్, పేరాల వీరేష్, పాలెపు చంద్రశేఖర్, ఎల్సోజు నవీన్, తదితర కాంగ్రెస్ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.



ప్రభుత్వం, ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టులు : మాజీ ఎంపీపీ

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోనీ ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభం కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిలా ఉండేవారు జర్నలిస్టులని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పైన నిరంతరం ప్రభుత్వాలతో పోరాడుతూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా తమ తమ వార్తలు రాయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ జే యు జిల్లా కార్యదర్శి భైరబోయిన వెంకటేశ్వర్లు, , జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరు లక్ష్మయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మల్లెపాక కృష్ణ ,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- తహసీల్దార్ శ్రీనివాస్

నవతెలంగాణ- అర్వపల్లి



ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ జె. శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించి మాట్లాడారు. సర్వేకు వచ్చిన అధికారులకు ప్రజలు సహకారాన్ని అందించాలన్నారు. సర్వేలో ఎటువంటి పొరపాట్లకు తావివ్వకూడదని, స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు , తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శన

మండలంలోని జాజిరెడ్డిగూడెం కొమ్మల గ్రామాల్లోని మండల తహసీల్దార్ శ్రీనివాసులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతాన్ని పరిశీలించాలని ,కొనుగోలు చేసిన ధాన్యం రైతుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అన్నారు. ఆయన వెంట ఏపీఎం మల్లేష్, రైతులు మహిళా సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు

నెహ్రూ జయంతిని విస్మరించిన నాయకులు

నవతెలంగాణ- నాగార్జునసాగర్



దేశవ్యాప్తంగా చిల్డ్రన్స్ డే పేరుతో జవహర్‌లాల్ నెహ్రూ జయంతి ఘనంగా నిర్వహించుకున్న సందర్భంలో నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లో నాయకులు నెహ్రూ జన్మదినోత్సవాన్ని మర్చిపోయారు. నాగార్జునసాగర్ హిల్ కాలనీలో ప్రత్యేకంగా నెహ్రూ పార్క్ ఉన్నది. ఆ పార్కులో నిలువెత్తు నెహ్రూ విగ్రహంఉంది. నెహ్రూ జయంతి సందర్భంగా అటు కాంగ్రెస్ పార్టీ నాయకులు గానీ, ఇతర ఏ రాజకీయ పార్టీ నాయకులు కానీ గురువారం ఆ పార్క్ వైపు చూసిన పాపాన పోలేదు. నాగార్జునసాగర్ కి నెహ్రూకు ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ప్రపంచ ప్రసిద్ధి పొందిన నాగార్జునసాగర్ ప్రాజెక్టుని ఆధునిక దేవాలయంగా వర్ణిస్తూ పునాది వేసిన వారు నెహ్రూ. లక్షల ఎకరాలకు సాగునీరు అందించే కుడి కాలువకు ఉన్న పేరు నెహ్రూ కెనాల్. నల్లగొండ జిల్లాలోని పెద్ద ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఒకటి కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి. ఇన్ని విధాలుగా నెహ్రూతో సంబంధం ఉన్న నాగార్జునసాగర్ లో ఆయన విగ్రహానికి ఒక్క పూలదండ కూడా వేయని పరిస్థితి దాపురించింది. నెహ్రూ పార్కులో నెహ్రూ విగ్రహం ప్రధాన రహదారి పక్కనే ఉండడంతో వాహనాలలో వెళ్లేవారు, అభిమానులు, స్థానికులు బోసిపోయి ఉన్న నెహ్రూ విగ్రహాన్ని చూసి ఏమి దుస్థితి అని వాపోతున్నారు.

డిసెంబర్ 2,3,4, తేదీల్లో .. సీపీఐ(ఎం) 21వ జిల్లా మహాసభలు



నవతెలంగాణ -క్లాక్‌టవర్

డిసెంబర్ 2 3 4 తేదీల్లో మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) 21వ నలగొండ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని 38వ వార్డు శాఖ సమావేశం శివాజీ నగర్ పార్క్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత డిసెంబర్ 2న మిర్యాలగూడ పట్టణంలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభకు పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ. రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. మూడు నాలుగు తేదీలలో జిల్లా గత మూడు సంవత్సరాలుగా నిర్వహించిన ప్రజా ఉద్యమాలను సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. బహిరంగ సభకు నల్గొండ పట్టణము నుండి అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నల్గొండ పట్టణ కమిటీ సభ్యులు గుండాల నరేష్ ,శివాజీ నగర్ ఏరియా శాఖ కార్యదర్శి బాతుక సత్తయ్య, శాఖ సభ్యులు ఎన్నమల్ల వెంకులు, పొన్నెబోయిన లింగస్వామి, గణేష్, ఆవుల గిరి, రఘు తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘం ఆవిర్భావ వారోత్సవాలు

నవతెలంగాణ -శాలిగౌరారం



అఖికలభారత సహకార సంఘం ఆవిర్భావ వారోత్సవాల సందర్భంగా గురువారం మండలకేంద్రంలోని పీఏసీఎస్‌లో చైర్మెన్ తాళ్లూరి మురళీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులకు సేవింగ్స్ ఖాతాలు, ఫిక్స్ డిపాజిట్ ఖాతాలు, బంగారు ఆభరణపై అప్పులు, స్వల్ప కాలిక రుణాలు అందజేయనున్నట్టు తెలిపారు. రైతుల అవసరాల నిమిత్తం పెట్రోల్ బంకు పెట్టినట్టు తెలిపారు. ఎంఎస్‌సీ కింద సంఘానికి 500 మెట్రిక్ టన్నుల గోదాం, ఆఫీస్ బిల్డింగ్ నిర్మించినట్టు తెలిపారు. మన సంఘం నందు క్యాష్ కౌంటర్ తో పాటు కంప్యూటరైజేషన్ ద్వారా అన్ని లావాదేవీలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాలకవర్గ సభ్యులు రాస్తాపురం సోమయ్య, గిరగని వెంకన్న, వంగూరి కవిత, దాసరి అవిలయ్య, సంఘ కార్యదర్శి నిమ్మల ఆంజనేయులు, సంఘ సభ్యులు చిత్తలూరి జీడికల్లు, జోగు శ్రీను, చింత ధనుంజయ, వడ్లకొండ పరమేష్, లోడే పద్మావతి, చిలుక గుణవతి ,ఉప్పరబోయిన నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులపై దాడి చేసిన వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి

- టీజేఏసీ చైర్మెన్ మందాడి ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



వికారాబాద్‌లో ప్రభుత్వ ఉద్యోగులపై జరిగిన దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తూ దాడికి బాధ్యులైన బవారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ గురువారం కలెక్టరేట్లో మధ్యాహ్న భోజన సమయంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్స్, ఔట్సోర్సింగ్, డ్రైవర్స్ అసోసియేషన్ టీజేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ చైర్మన్ మందాడి ఉపేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ధరణికోట భగత్‌లు మాట్లాడుతూ అధికారులు ఉద్యోగులపై జరిగిన అవమానవీయ సంఘటనను టీజేఏసీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానంగా ఉండే ఉద్యోగులపై ఇలాంటి దాడి జరగడం మంచిది కాదన్నారు. కలెక్టర్, అధికారులపై దాడి వారిపై రాజ్యాంగబద్ధంగా కేసు నమోదు చేసి పీడి యాక్ట్ నమోదు చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్, ఆర్డీవో కృష్ణారెడ్డి, టీజీవో జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ ప్రసాద్, కార్యదర్శి శ్రీనివాస్, శశికాంత్ గౌడ్, శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, శైలజ, కవిత, శ్రీనివాసు, సురేష్, దేశ్యా నాయక్, కౌశిక్ మోహన్ రెడ్డి, గడ్డం బాల్రెడ్డి కుమార్, డాక్టర్ చైతన్య, చంద్రారెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

పడదల కృష్ణ చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ- నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రంలోని విష్ణు ఫంక్షన్ హాల్ లో గురువారం పడదల కృష్ణ దశదినకర్మ కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డయ్య, వంటపాక నక్షత్, పందిరి సతీష్, పాలడుగు నాగేష్, చెరువు పెళ్లి సైదులు, మట్టి గిరి, దాసరి రాము, వంటపాక మధు పాల్గొన్నారు.

కవయిత్రి మొల్ల విగ్రహ దిమ్మెను తొలగించడం బాధాకరం

నవతెలంగాణ- కొండమల్లేపల్లి



హాలియా పట్టణంలో కుమ్మరి శాలివాన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినే తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ విగ్రహ దిమ్మను తొలగించడం బాధాకరమని దేవరకొండ నియోజకవర్గం కుమ్మర శాలివాన సంఘం డివిజన్ అధ్యక్షులు తోటపల్లి కిరణ్ అన్నారు గురువారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని తెలుగు శాస్త్రీయ అక్షర జ్ఞానంతో కాకుండా భగవద్గీతమైన దేవుడిచ్చా వర ప్రసాదంతో కవిత్వాన్ని రాసిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. కొంతమంది వ్యక్తులు రాజకీయ లబ్ధి కోసమే మొల్ల విగ్రహ ప్రతిష్టను అడ్డుకోవడం తగదనానరు. శ్రీకృష్ణదేవరాయల కాలంలోనే ప్రసిద్ధ కవులలో ఒకరిగా మొల్ల మంచి గుర్తింపు పొందిందన్నారు. ఆమె ప్రతిభను గుర్తించినే ప్రభుత్వం 2017 సంవత్సరంలో ఐదు రూపాయల తపాలా స్టాంపును విడుదల చేసిందన్నారు. ఇలాంటి గొప్ప మహానుభావురాలి విగ్రహ దిమ్మను అడ్డుకోవడం సిగ్గుచేటని కవయిత్రి మొల్ల విగ్రహం ఏర్పాటుకు నాగర్జున సాగర్ ఎమ్మెల్యే కుందరు జై వీర్ రెడ్డి స్పందించి విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మండల కన్వీనర్ ఏరుకొండ రాము, ఎలిమినేటి సాయి, బొడ్డుపల్లి జంగయ్య, తోటపల్లి వెంకటయ్య, బొడ్డుపల్లి శంకర్, బొడ్డుపల్లి ముత్యాలు, బొడ్డుపల్లి రమేష్, తోటపల్లి శ్రీను, బొడ్డుపల్లి బాలకృష్ణ, ఏరుకొండ సైదులు, ఎం. కిరణ్, తోటపల్లి వెంకటేష్, కుమ్మర సంఘం నాయకులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆశయాలను సాధించాలి : డీఎస్పీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

తల్లిదండ్రుల ఆశయాలను సాధించాలని డిఎస్పి రాజశేఖర్ రాజు అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సూపరిపాలశ్రీవ ,బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చినందుకు విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధర్మనాయక్ కౌన్సిలర్ రవి నాయక్, పాఠశాల ఏఏపీసీ చైర్మన్ భవాని, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, జిటిఏ రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్, ఉపేందర్, ముంతాజ్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కృష్ణ కాంత్, తావూర్యా సంతోష్, అనిత జ్యోతి,ధనలక్ష్మి, అశ్విని,స్పందన, బెబిరాణి, వెంకటరమణరెడ్డి, వినోద, కాంతయ్య, పద్మావతి, కరుణాకర్, జానయ్య, లక్ష్మయ్య, స్వామి, జంగయ్య, మీనా, భవాని, సీమా, నస్రీన్, దనమ్మ, రేణుక,పేరయ్య తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా సంజీవిని హైస్కూల్లో క్రీడోత్సవాలు

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

పీఏ పల్లి మండలం చిన్న అడిశర్లపల్లి సంజీవిని స్కూల్లో బాలల దినోత్సవం సందర్భంగా ఘనంగా క్రీడోత్సవాల నిర్వహించారు. కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి క్రీడాపోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుతూ పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రానించాలని మానసికంగా ,శారీరకంగా ధృఢంగా ఉండాలని సూచించారు. అనంతరం మెడల్స్ ,సర్టిఫికెట్స్.ను అందజేశారు.ఈ కార్యక్రమంలో సంజీవిని స్కూల్ ప్రిన్సిపాల్ రాజా ఫాదర్ ,ఉపాధ్యాయులు , తదితరులు పాల్గొన్నారు

పీఏసీఎస్‌లో వారోత్సవాలు

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని వెలిమినేడు పీఏసీఎస్ కార్యాలయంలో గురువారం సహకార వారోత్సవాల సందర్భంగా జెండాను చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బొంతల అంజిరెడ్డి, డైరెక్టర్‌లు గంగాపురం భాస్కర్,బోయ పల్లి స్వామి, టేకుల కవితాఅంజిరెడ్డి,గడ్డం సత్తిరెడ్డి, మేడి స్వామి, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ సుర్కంటి సత్తిరెడ్డి, అంతటి నర్సింహ, చీమల వీరేశం, ఏనుగు పద్మా రెడ్డి,చింతకింది వెంకటేష్,చిర్రగోని శ్రీశైలం, జనగాం సత్యనారాయణ, అంశాల సత్యనారాయణ,కాటం సత్తయ్యదేశబోయిన మల్లేష్,అంతటి రాజు, గోలి శంకరయ్య, అంశాల శ్రవణ్, గోలి నరేష్, గోలి సురేష్, నందిపాటి యాదయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

30 కిలోల ఫ్లోరల్ హైడ్రేట్ పట్టివేత

నవతెలంగాణ -నకిరేకల్

నల్గొండ లోని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయ అసిస్టెంట్ కమిషనర్ సంతోష్ తెలిపిన విశ్వసనీయ సమాచారం మేరకు నకిరేకల్ పట్టణంలో కల్లు తయారీలో వాడే మత్తు పదార్థం క్లోరల్ హైడ్రేట్(గుల్లో ఫామ్) సరఫరా జరుగుతున్నదనే సమాచారంతో సీఐ శ్రీనివాస్ నాయకత్వంలో ఎన్ఫోర్స్మెంట్ టీం దాడులు నిర్వహించింది. ఈ దాడులలో ఒక పల్సర్ బైక్ పై 30 కిలోల క్లోరల్ హైడ్రేట్ తో నరేష్, వెంకటేష్ అనే వ్యక్తులు పట్టుబడినారు. తదుపరి వారిని విచారించగా గుడివాడలోని గోపి అనే వ్యక్తి సరఫరా చేసినట్లు తెలపగా గోపిని కూడా అదుపులోకి తీసుకున్నారు. పల్సర్ బైక్ తోపాటు మూడు సెల్ ఫోన్ లను సీజ్ చేసి ముగ్గురు వ్యక్తులను ఆధీనంలో తీసుకొని కేసు నమోదు చేసి నకిరేకల్ స్టేషన్ కు అప్పగించినారు. ఇట్టి దాడుల్లో ఎస్సై మల్లేష్, సిబ్బంది స్వామి,శ్రీను, శేఖర్ రెడ్డి , నాగరాజు ,అనిల్ ,హరీష్ మహేష్ ప్రశాంత్ పాల్గొన్నారు

నేరడ పాఠశాలలకు డెస్క్ బెంచ్‌లు అందజేత

నవతెలంగాణ- చిట్యాల

మండలంలోని నేరడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు లైన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ స్నేహ వారు గురువారం 12 డిస్క్ బెంచీలు అందజేశారు. లైన్స్ క్లబ్ నల్గొండ స్నేహ వార ఎంపీపీ ఎస్ నేరేడ పాఠశాలలు సందర్శించి పాఠశాలకు అవసరమైన 12 బెంచ్ లు అందజేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షులు యాస సరళ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన గ్రామం కావున నేరడ పాఠశాలకు అందించడం వలన తను చాలా సంతోషంగా ఉన్నానని చెప్పారు. తెలివైన విద్యార్థులకు యనాల ప్రభాకర్ రెడ్డి నగదు బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుత్తా రామ్మోహన్ , ఎంఈఓ సైదా నాయక్ ,హేమలత ,ప్రత్యేమ్మా రెడ్డి ,ప్రదీప్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి నాగరాజు ,ఉపాధ్యాయులు హేమలత ,రామలింగయ్య ,లింగస్వామి ,విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా చిల్డ్రన్స్ డే

నవతెలంగాణ-నాగర్జునసాగర్

భారత తొలి ప్రధాని పండిత జవహర్ లాల్ నెహ్రూ జన్మదినోత్సవ%శీ% సందర్భంగా చిల్డ్రన్స్ డే ని గురువారం పలు విద్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో, ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో, ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్లో, అను స్కూల్లో, మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల విద్యాలయంలో, న్యూ కిడ్స్ పాఠశాలలో, పైలాన్ కాలనీలోని డిఏవి పాఠశాలలో, ది న్యూ స్టాండర్డ్ స్కూల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ దేశ నాయకుల వేషధారణతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

విద్యార్థులు సత్ ప్రవర్తనతో మెలగాలి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

విద్యార్థులు సత్ ప్రవర్తన కలిగి ఉండటం ఎంతో ప్రధానం అని సమాజ సేవకులు పగడాల సైదులు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు పగడాల సైదులు పాల్గొన్నారు. ఆయన సుమారు ఇరవై ఐదు వేల రూపాయలతో పాఠశాలకి పర్నీచర్ సామాగ్రి అందించారు. కార్యక్రమాన్ని ఉద్యేశించి వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఉపాధ్యాయులు ,పెద్దలు ,తల్లిదండ్రుల పట్ల సత్ ప్రవర్తనతో మెలిగి అందరిని గౌరవిస్తూ ఉత్తమ బావి పౌరులుగి ఎదగాలని అని అన్నారు . అదేవిధంగా ఈ విద్య సంవత్సరం పదవ తరగతి లో ప్రథమ ద్వితీయ తృతీయ ర్యాంక్ సాధించిన విద్యార్థులకి నగదు బహుమానం చేస్తానని అన్నారు. చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉపాధ్యాయులకి ,పాఠశాలకి జిల్లా స్థాయిలో గుర్తింపు తీసకరావాలి అన్నారు. అనంతరం ఆయనకి ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు అమృత్తయ్య జార్జ్ పీడీ సత్యనారాయణ రామ్ వినయ్ కుమార్ సాయిబాబా భాను లక్ష్మీరామ్ కుమారస్వామి వెంకటేశ్వర్లు అనిత శైలజ అటెండర్ జానీ పాషా , తదితరులు పాల్గొన్నారు.

బదిరుల విద్యార్థులకు అల్పాహారం అందజేత

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

మండల పరిధిలోని కేశ్య తండా వద్ద ఉన్న తెలంగాణ సోలిడార్ బధిరుల పాఠశాల విద్యార్థులకు పట్టణానికి చెందిన ఇమ్మడి రమేష్ మౌనిక దంపతుల కుమార్తె శృతి గౌడ్ ఆరు నెలల చిన్నారి ఏడాది క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. గురువారం బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు గురువారం బదిరుల పాఠశాలలోని 80 మంది విద్యార్థులకు అల్పాహారం దానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు గార్ల భాస్కర్, ప్రిన్సిపాల్ నరేష్ కుమార్, చంద్రయ్య, సైదా, రంగారెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు బట్టుగూడెం లో ఆయప్పస్వాముల మహాపడిపూజ

హాజరువుతున్న ఏంఎల్ ఏ జయవీర్

నవతెలంగాణ-పెద్దవూర

అయ్యప్ప స్వామి మహాపడిపూజ మహెూత్సవం నేడు మండలంలోని బట్టుగూడెం గ్రామం లో కూన్ రెడ్డి గోవింద రెడ్డి,శ్రీశ్రీశ్రీ రామారావు తాంత్రిక గురుస్వామి, శ్రీ మండల గోవింద్ గురుస్వామి, శ్రీ పానగంటి మల్లయ్య గురుస్వామి, శ్రీ పేరూరి గోవింద్ గురుప్వాముల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని బట్టుగూడెం ఇష్టకామేశ్వర స్వామీ ఆలయ పూజారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయ్యప్ప, ఆంజనేయ స్వాములు, శివ స్వాముల భక్తులకు బుసిరెడ్డి పౌండేషన్ ఛైర్మెన్ పాండురంగారెడ్డి అల్పాహారం ఉచితంగా అందిస్తూన్నారని తెలిపారు. సంగీత స్వరనిధి నేషనల్ అవార్డు గ్రహీత రాజేష్ గురుస్వామిచే గానామృతం, భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు.

డబుల్ బెడ్రూంలను మంజూరు చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్



లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని బీఆర్ఎస్ నాయకులు మామిడి రామారావు అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సూర్యనారాయణకు లబ్ధిదారులతో కలిసి వినతిపత్రం అందించి మాట్లాడారు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు మంజూరు చేయాలి అని అన్నారు. వారి వెంట డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాలను ఒకరోజు ముందే చూసుకోవాలి

● అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



గ్రూప్ -3 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు వారికి కేటాయించిన పరీక్ష కేంద్రాలను పరీక్షకు ఒకరోజు ముందే చూసుకోవాలని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ కోరారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గ్రూప్ -3 పరీక్షలు నిర్వహణపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... అభ్యర్థులు పరీక్ష రోజు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. ఈనెల 17, 18 రెండు రోజులు గ్రూప్-3 పరీక్షలు ఉంటాయని, నల్గొండ జిల్లాలో నల్గొండ, మిర్యాలగూడ పట్టణాలలో గ్రూప్-3 పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నల్గొండలో 60, మిర్యాలగూడలో 28 ,మొత్తం 88 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 28,353 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నట్లు ఆయన చెప్పారు. 17వ తేదీ ఉదయం పేపర్ -1 10 గంటలకు ప్రారంభమై 12-30కు ముగుస్తుందని, మధ్యాహ్నం పేపర్-2 మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమై 5.30 గంటలకు ముగుస్తుందని తెలిపారు. 18వ తేదీ ఉదయం మాత్రమే పరీక్షలు ఉంటాయని, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్ష ఉంటుందని ఆయన చెప్పారు. గ్రూప్ -3 పరీక్షలు రాసే అభ్యర్థులు ఉదయం 8:30 గంటల కు ముందే పరీక్ష కేంద్రానికి రావాలని, ఇందుకు తగ్గట్టుగా ముందే రవాణా సమయాన్ని, సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలని, అంతేకాక అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి వచ్చిన తర్వాత బయోమెట్రిక్ ఇవ్వవలసి ఉంటుందని, దీనికి కూడా సమయం పడుతుందని ,అందువల్ల అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు రావాలని కోరారు.ప్రభుత్వం తరపున గ్రూప్ -3 పరీక్షలకు ప్రత్యేకించి ఎక్కువ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షల సక్రమ నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. మధ్యాహ్నం పరీక్షకు 2.30 గంటలకు ప్రధాన గేట్లు మూసివేయడం జరుగుతుందని, అందువల్ల అభ్యర్థులు గంట ముందే పరిక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. అభ్యర్థులు వారి హాల్ టికెట్ తో పాటు, ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, పాస్పోర్టు ,లేదా ఇతర ఫోటో కలిగిన గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని తప్పనిసరిగా గుర్తింపు కోసం తీసుకురావాలన్నారు. పరీక్షలు నిర్వహించే రెండు రోజులు నల్గొండ, మిర్యాలగూడ పరీక్ష కేంద్రాలలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడమే కాకుండా, జిరాక్స్ కేంద్రాలను మూసి వేయడం జరుగుతుందని, ఆరోజు పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధిస్తామని వెల్లడించారు .గ్రూప్ -3 పరీక్షల సక్రమ నిర్వహణకు ఆయా శాఖల అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, టీజీపీఎస్ సి నుండి వచ్చిన రీజినల్ కో-ఆర్డినేటర్లు, పరిశీలకులు సైతం గ్రూప్-3 పరీక్షలు నిర్వహణను పరిశీలిస్తారని వెల్లడించారు. అదనపు ఎస్పి రాములు నాయక్ మాట్లాడుతూ గ్రూప్- 3 పరీక్షల సందర్భంగా జిల్లాలో 17 ,18 రెండు రోజులు అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని, పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధించడం జరుగుతుందని, ఎవరైనా పరీక్షలు నిర్వహణకు ఇబ్బంది కలిగించిన, మాల్ ప్రాక్టీస్ కు పాల్పడినా గట్టి చర్యలు తీసుకుంటామని, తెలిపారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్ఓ పి .అమరేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బాల్యంలోనే విద్యార్థులు భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలి

నవతెలంగాణ-తుంగతుర్తి



బాల్యంలోనే విద్యార్థులు భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని శ్రీవిద్యాభారతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లయ్య అన్నారు. గురువారం బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రార్థన సమయంలో 'చాచా నెహ్రూ' చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం నెహ్రూ గొప్పతనం గురించి,ఆయన భారతదేశానికి చేసిన సేవలు గురించి,ఏ విధంగా భారతదేశంలోని విద్య,వైద్య,సాంకేతిక నీటి ప్రాజెక్టుల అభివృద్ధికి కృషి చేశారు అనే విషయాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు వివిధ రకాల వేషధారణలతో పాటలతో నృత్యాలతో అలరించారు .ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు వెంకటగోపాల్, నజీరుద్దీన్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు వివిధ రకాల వేషధారణతో పాటు విద్యార్థులకు ఏకపాత్రాభినయాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వెంకట్రామనరసమ్మ, ఎల్లయ్య, రవీందర్, మాధవి, భవాని, నవీన్, అనిల్ కుమార్, విక్రమ్, ఆంజనేయులు, రమాదేవి, మంజుల తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘుపతి, కళమ్మ, గురువయ్య, సూర్యప్రకాష్ ,శ్రీరాములు అంగన్వాడీ టీచర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాలువలో పడి యువకుడు మృతి

నవతెలంగాణ-మర్రిగూడ



ప్రమాదవశాత్తు కాలువలో జారిపడి యువకుడు మృతి చెందిన ఘటన గురువారం మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ...వరంగల్ జిల్లాకు చెందిన భానుచందర్(25) హైదరాబాదులోని ఓ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడు.బుధవారం మండలంలోని రాంరెడ్డి పల్లి గ్రామంలో ఓ శుభకార్యానికి వచ్చాడు.గురువారం ఉదయం తన 8 మంది స్నేహితులతో కలిసి గ్రామ శివారులో ఉన్న కాల్వ వద్దకు స్నానం చేయడానికి వెళ్లాడు. స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కాలువలో పడిపోయాడు.భానుచందర్ కు ఈత రాకపోవడంతో మృతి చెందాడు.ఎస్సై కే రంగారెడ్డి తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నట్టు తెలిపారు.

మండల కేంద్రంలోనూ టెంత్ ఎగ్జామ్స్ నిర్వహించాలి

నవతెలంగాణ-చింతలపాలెం

మండల కేంద్రంలో 10వ తరగతి పరీక్షాకేంద్రం ఏర్పాటుచేసి పరీక్షలు నిర్వహించాలని గురువారం ఎంఈఓ శ్రీనివాస్‌కి వినతిపత్రం అందజేసినట్టు మోర్తాల నాగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో 2024-25 విద్యాసంవత్సరంలో పదోవ తరగతి విద్యార్థులు 260 మంది చదువుతున్నారు. ఈ సంవత్సరం నుంచైనా విద్యార్థులకు అన్ని సదుపాయాలు ఉన్న మండల కేంద్రంలో టెన్త్ ఎగ్జామ్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని, ఎంఈఓ స్పందించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి మండల కేంద్రంలో టెన్త్ ఎగ్జామ్స్ సెంటర్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాల్సిందిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తన్నీరు శ్రీను, షేక్ సోందుమియా తదితరులు పాల్గొన్నారు.

ధర్మం గెలిచిన విజయోత్సవ సభ ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

ఈ నెల 26న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ సుమంగళి ఫంక్షన్ హాల్‌లో జరిగే టి ఎమ్మార్పీఎస్ ధర్మం గెలిచిన విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో కరపత్రం విడుదల చేశారు. టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ,ఆదేశాల మేరకు టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సిరిసనోళ్ల బాలరాజు మాదిగ నాయకత్వంలో ఈ సభను మాదిగ ,మాదిగ ఉపకులాలు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని టి ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు ఎస్ మండల అధ్యక్షులు కొండ రవి మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు. జనయ్య మాదిగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాష పంగు సత్యం మాదిగ, జిల్లా అధ్యక్షులు కత్తి .ఉపేందర్, మాదిగ సూర్యాపేట ఇన్చార్జి పిడమర్తి కమల్ మాదిగ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు పాతకోట్ల రమేష్ మాదిగ, సూర్యాపేట జిల్లా నాయకులు ములకలపల్లి కాటయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

చెట్టు మీద నుండి కింద పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-కోదాడరూరల్

చెట్టు మీదపడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని గణపవరం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల మేరకు జక్కంపూడి కొండయ్య(52) చెట్లు కోసే కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవాడు. గురువారం గ్రామంలో కూలి పనికి వెళ్లగా చెట్లు కోస్తున్న సమయంలో చెట్టు విరిగి మీద పడిపోయింది. ఈ ఘటనలో కొండయ్యకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. దీనిపై రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఇలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

ధాన్యం కాంటాలు వేగవంతం చేయాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ధాన్యం కాంటాలు వేగవంతం చేయాలని ఆర్‌డీఓ వేణుమాధవ్ అన్నారు. మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, నిర్వాహకులు రైతులకు అన్ని వసతులు ఏర్పాటు చేయాలన్నారు. కాంటా వేసిన ధాన్యాన్ని వెంటనే తరలించి, రైతులకు డబ్బులు పడేవిధంగా ట్యాబ్‌లో నమోదు చేయాలని సూచించారు. తేమ వచ్చిన ధాన్యాన్ని వెంటనే కాటాలు వేసి తరలించాలని, రైతులు ధాన్యం తీసుకొని రాగానే వారి వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ ధరావతు లాలునాయక్, సివిల్ సప్లై ఆర్‌ఐ శ్రీకాంత్, వివికే పేర్ల గీత, నిర్వాహకులు చంద్రకళ, లలిత తదితరులు పాల్గొన్నారు.

భావితరానికి బాలలు ఆదర్శంగా నిలవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

భావితరానికి బాలలు ఆదర్శంగా నిలవాలని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గరిడేపల్లి మురళి అన్నారు. గురువారం జాతీయ బాలల దినోత్సవ సందర్భంగా అనంతగిరి మండల కేంద్రంలో మానసిక వికలాంగులు విద్యార్థులతోపాటు అంగన్వాడి పిల్లలకు బ్రెడ్ ప్యాకెట్‌తో పాటు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని నేడు బాలల దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి భానోతు సతీష్,గౌరవ అధ్యక్షులు,సహధారులు కరుణాకర్, ఈదయ్య,వెంకటేశ్వరరావు,సభ్యులు రాము, హర్ష బాలు,ఉపేందర్, మణికంఠ,గోపి, శ్రీరామ్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని దుపహాడ్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఇటిక నగేష్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి మేధావులని మంచి క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్చుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు. నెహ్రూ చేసిన సేవ భారతదేశానికి ఎంతో విలువైనదని అన్నారు. మొదటి ప్రధానిగా భారతదేశ అభివృద్ధికి ఎంతో పాటుపడిందని కొనియాడారు. పిల్లలను ఉద్దేశించి నేటి బాలలే రేపటి పౌరులు అని చెప్పారు. ప్రతి పిల్లవాడు నెహ్రూని ఆదర్శంగా తీసుకుని ఎదగాలని అన్నారు. అందరూ నెహ్రూ దారిలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు రజియా మేడం, అంగన్వాడీ టీచర్ నిమ్మల లీల, చెరుకుపల్లి ధనలక్ష్మి, పెద్దపోలు సునీల్, నాగమణి, గోపగాని మనోజ్, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల కేంద్రంలోనూ మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు జాతీయ నాయకుల పాత్రలు పోషించారు. ఆయా పాత్రలకు తగినట్లుగా వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బాలు నాయక్, ఉపాధ్యాయులు ఇందిర,వెంకటేశ్వర్లు, నాగరాజు, మంజుల, రమేష్, నాగరాజు,యాదగిరి, తల్లిదండ్రులు కృష్ణమూర్తి, వీరేష్ యాదవ్, రవీందర్,మురళి,సతీష్, గిరి తదితరులు పాల్గొన్నారు.

సర్వారం సింగిల్ విండో పాలకవర్గం రద్దు

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని సర్వారం సహకార సంఘం పాలకవర్గాన్ని రద్దుచేస్తూ జిల్లా సహకార సంఘం అధికారి డీసీఓ పద్మ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సంఘంలో 7 గురు మెజారిటీ సభ్యులు రాజీనామాలు చేయడంతో ఈనెల 6న జరగవలసిన సమావేశాన్ని రద్దు చేసినట్లు, సభ్యుల రాజీనామాలను ఆమోదించి, సర్వారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రోజువారి విధులను నిర్వహించడానికి టీసీఎస్ చట్టం 1964 రూల్ 23 ఏ ఏ ఏ (5) ప్రకారం ఆరు నెలల పాటు పర్సన్ ఇన్‌చార్జి కమిటీని నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సహకార సంఘం పాలకవర్గం రద్దు కావడంతో పర్సన్ ఇన్చార్జి కమిటీలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ జి కమల, నేరేడుచర్ల సహకార బ్యాంకు మేనేజర్ సతీష్‌లు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

కస్తూరిబా గాంధీ పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని బక్కమంతుల గూడెం వద్ద ఉన్న కస్తూరిబా గాంధీ పాఠశాలలో నెహ్రూ జయంతి సందర్భంగా బాబాయ్ గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఒగ్గు విజయ కుమారి మాట్లాడుతూ దేశ అభివృద్ధికి ఆధారమైన పిల్లలే రేపటి భావి భారత పౌరులుగా మారాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ కుమారి ఫర్జానా,సుజాత, సల్మా, ఉమా, నసీన్, గంగాజల, కాశీ లక్ష్మి, నాగమణి ,అరుణ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ ధాన్యం కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని తాటిపాముల గ్రామంలోని ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం మండల తహసీల్దార్ బి.హరిప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం తేమశాతం లేకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం మధు , సిసి ఇద్దయ్య, వీఓఏ మల్లేష్ పాల్గొన్నారు.

పూర్వపు విద్యార్థుల ఆర్థిక సాయం

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని సిద్ధార్థ విద్యానికేతన్ ఉన్నత పాఠశాల లో తమకు చదువు చెప్పిన వెంకటయ్య ఉపాధ్యాయునికి వారి పిల్లలు చదువు కోసం పూర్వపు విద్యార్థులు తమవంతుగా రూ. 30 వేల ఆర్థిక సాయం గురువారం అందజేశారు. మండలకేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువు ఇద్దరి పిల్లలకు పూర్వపు విద్యార్థులు ప్రిన్సిపాల్ నడ్డి ఆంజనేయులుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గురువు వెంకటయ్య, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎరువుల ధరలను పెంచొద్దు

నవతెలంగాణ-కోదాడరూరల్

ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమౌతున్న రైతాంగాన్ని ఎరువుల ధరలు పెంచి పెనం మీంచి పొయ్యిలో పడేసిన చందంలా చెయ్యొద్దని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే 14-35-14 తో పాటు 20-20-0-13 ఎరువుల ఒక్కో బస్తా మీద రూ.100 చొప్పున రేట్లు పెంచారని తెలిపారు. వచ్చే నెలలో అన్ని ఎరువుల ధరలు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందని, దీనివల్ల రైతాంగం పైన మరింతగా ఆర్థిక భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేసారు. ఎరువుల డీలర్లు నిబంధనల మేరకు పాత స్టాక్ ను పాత రేట్లకే అమ్మాల్సి ఉండగా కొత్త రేట్లకు అమ్ముతూ రైతాంగాన్ని దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. తనిఖీ చేయాల్సిన అధికారులు ఆఫీసుల్లో సేదదీరుతూ, కాలం వెళ్ళబుచ్చు తున్నారని విమర్శించారు. తక్షణమే ఎరువుల ధరల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పీఏసీఎస్ కార్యాలయాల్లో సహకార వారోత్సవాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయాలలో సహకార వారోత్సవాలు గురువారం నిర్వహించారు. మండల పరిధిలోని కాపుగల్లు, యర్రవరం, చిమిరియాల కార్యాలయ ఆవరణలో సహకార వారోత్సవాల్లో భాగంగా పీఏసీఎస్ ఛైర్మన్‌లు కొత్త గురవయ్య, నంబూరు సూర్యం, నలజాల శ్రీనివాసరావులు సహకార జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సహకార వారోత్సవాలు వారం రోజులపాటు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్‌లు, డైరెక్టర్లు ,సీఈవోలు సిబ్బంది పాల్గొన్నారు.

చింతలపాలెం: దొండపాడు గ్రామంలో సహకార సంఘం కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందని సంఘ చైర్మన్ కలగొట్ల కోటిరెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొండపాడు గ్రామంలో అఖిలభారత సహకార సంఘ 71వ వార్షికోత్సవం సందర్భంగా దొండపాడు సహకార సంఘంలో 71 వ వార్షికోత్సవం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నరాల సత్యనారాయణ రెడ్డి, కలగొట్ల రామిరెడ్డి, దొంగల కార్తిక్ యాదవ్, షేక్ ఉస్మాన్, సహకార సంఘం సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

పంటలు ఎండిన తర్వాతే కోయాలి: తహసీల్దార్

నవతెలంగాణ-మునగాల

పొలం మీద వరి గింజల పూర్తి గా ఎండిపోయిన తర్వాతనే పోలాల ను కోయాలని మునగాల తహసీ ల్దార్ వలిగొండ ఆంజనేయులు సూచించారు.గురువారం తాహసీల్ కార్యాలయంలో వరి కోత మి షన్ల యజమానులు,డ్రైవర్లు మరి యు ఏజెంట్ల తో సమీక్షా సమావే శం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పచ్చి గా వున్న వరి పంట కోస్తే ధాన్యం మాచర్ వస్తుందని గుర్తుచేశారు. రైతులు తమ సన్న ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగో లు కేంద్రాలలో విక్రయించి ప్రభు త్వ మద్దతు ధరలు పొందాల న్నారు.క్వింటాల్ ధాన్యానికి మ రో 500 రూపాయలు బోనస్ కూ డా వస్తుందని గుర్తుచేశారు.ఈ స మీక్షా సమావేశం లో తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎస్ ఐ బి.ప్రవీణ్ కుమార్,మండల వ్యవ సాయ అధికారి బుంగా రాజు, ఏఈవోలు,ఐకెపి.పిఏసిఎస్.నిర్వా హకులు రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రానికి కుర్చీలు, ఆట వస్తువుల బహూకరణ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

బాలల దినోత్సవం సందర్భంగా గురువారం ఐదవ అంగన్వాడీ కేంద్రానికి ఐసీడీఎస్ సూపర్వైజర్ సోమమ్మ పర్యవేక్షణలో టీచర్ ఆకుల రజిని ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన వ్యాపారవేత్త జూలకంటి చిన్న అప్పారావు సతీమణి కీర్తిశేషులు భాగ్యలక్ష్మి జ్ఞాపకార్థం వారి కొడుకు కోడలు జూలకంటి ఉపేందర్ మమత దంపతులు కుర్చీలను ఆట వస్తువులను బహూకరించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ సోమమ్మ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీ కూర్చోవడానికి ఈ కుర్చీలు ఎంతగానో ఉపయోగపడతాయని అదేవిధంగా చిన్నపిల్లలు ఆడుకోవడానికి ఆట వస్తువులు ఉపయోగపడతాయన్నారు. దాతలు ముందుకు వచ్చి అంగన్వాడీ కేంద్రాలకు కావలసిన వస్తువులను సమకూర్చడంలో సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ఆకుల రాము బాచి మంచి కొండయ్య ఉమా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల శిక్షణాకార్యక్రమాన్ని డీఐఈఓ పరిశీలన

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఒకేషనల్ ఆటోమొబైల్ టెక్నీషియన్ విద్యార్థులు పొందుతున్న శిక్షణ కార్యక్రమాన్ని సూర్యాపేట డీఐఈఓ బిక్ష నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని నైపుణ్యాలను పెంపొందించు కోవాలన్నారు. ఇది వారి జీవితంలో స్థిర పడటానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణయ్య అధ్యాపకులు బ్రహ్మాచారి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతల అభివృద్ధే సొసైటీ లక్ష్యం

నవతెలంగాణ-వేములపల్లి

అన్నదాతల అభివృద్ధే సొసైటీ లక్ష్యం అని పిఏసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్ అన్నారు. ఈనెల 14-20 వరకు నిర్వహించే సహకార వారోత్సవాల్లో భాగంగా గురువారం జెండావిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుతూ, పాడి పరిశ్రమ అభివృద్ధికి సహకార సంఘం తోడ్పడుతుందన్నారు. రైతులు సంఘం యొక్క సేవలను సద్వినియోగం చేసుకొని సహకార వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పుట్టల లక్ష్మీ దాసు పద్మ వెంకటయ్య, డైరెక్టర్లు మాలి శంకర్ రెడ్డి, చిర్ర సాంబమూర్తి, పుట్టల లక్, ప్రకాష్, సిఇఓ రవీందర్రావు, వల్లభ దాస్ యాకోబు, సిబ్బంది శేఖర్, యాదగిరి రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పించిన విద్యార్థులు

నవతెలంగాణ-గరిడేపల్లి

గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో రావెప్ శిక్షణ పొందుతున్న మల్లారెడ్డి యూనివర్సిటీ అగ్రికల్చర్ బీఎస్సీ విద్యార్థులు గురువారం మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో రైతు సోదరులను కలిసి అక్కడున్న వరిసాగు పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన నాగేంద్రబాబు రైతు పొలంలో కొనసాగుతున్న వరి కోతలో పాల్గొని వివిధ పద్ధతులపై అవగాహన పొందారు. కొత్తగా అమలైన వరి కోత పద్ధతులను రైతులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అర్చన, హర్షిణి, అనూష, రమ్యశ్రీ, జవాలి, జస్మిత, వై జ్యోష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

కస్తూర్బాలో స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-గరిడేపల్లి

నెహ్రూ జయంతిని పురస్కరించుకొని మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఈఓ శ్రీను నాయక్ పాల్గొనడం జరిగింది. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థినులు కలెక్టర్, డీఈవో, డిసిడిఓ, ఎంఈఓగా పాఠశాల ప్రత్యేక అధికారిగా విద్యార్థినులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి శైలజ కల్పన రమా జ్యోతి సుహాసిని మరియు ఉపాధ్యాయినిలు సీఆర్టీలు రామకృష్ణ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ఐకెపి కేంద్రాలు ప్రారంభమై 20 రోజులు అవుతున్న నేటికీ ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కీతవారిగూడెం గ్రామంలో ఐకెపి కేంద్రాన్ని ఆ పార్టీ మండల బృందం ఆధ్వర్యంలో సందర్శించి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచాలని డిమాండ్ చేశారు.ఈ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో రూ. 500 బోనస్ ఇస్తానని చెప్పేసి ఇప్పటికీ రైతాంగం 50శాతం వరి ధాన్యం చేతుల్లోకి వచ్చి వ్యాపారస్తులు ముందుకు రాకపోవడం వల్ల రైతులు చాలా ఇబ్బందులు పలడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల సైదయ్య దోసపాటి బిక్షం ఎమగాని వెంకటేశ్వర్లు యల్లావుల నారాయణ మీసాల మట్టయ్య రావిరాల శీను పాల్గొన్నారు.

మర్రిగూడ ఎస్సైగా కృష్ణారెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండల నూతన ఎస్సైగా ఎం.కృష్ణారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఈయన నల్లగొండ విఆర్ నుండి బదిలీపై వచ్చారు.ఇక్కడ పనిచేసిన ఎస్ఐ కే.రంగారెడ్డి నల్లగొండ విఆర్ కు బదిలీపై వెళ్లారు.ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణారెడ్డి మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ ను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని,డ్రగ్స్ రహిత మండలం గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని అన్నారు.నిబంధనలకు వ్యతిరేకంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని,శాంతి భద్రతల విషయంలో మండల ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

ఈరటి ఉషమ్మకు శ్రద్ధాంజలి

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన ఈరటి ఉషమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. గురువారం ఆమె దశదిన కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహాగౌడ్ పాల్గొని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం 5 వేల ు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమ రెడ్డి , మాజీ సర్పంచ్ దేశ బోయిన మల్లమ్మ ,కార్యదర్శి చిరుగుని శ్రీశైలం యాదవ్, చీమల వీరేశం యాదవ్, అంశల సత్తయ్య అంతటి శోభా-రాజు, కాటం సత్తయ్య యాదవ్, దేశబోయిన మల్లేష్, అంశల శ్రవణ్ కుమార్, పాల్గొన్నారు.